APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



త్వరలో కొత్త రూ.20 నోట్లు

2 లో..



సింఎంతో నోబెల్ గ్రహీత అభిజిత్ భేటీ

2 లో..

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 18 - 05- 2025 | సంపుటి : 15 | సంచిక : 285 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్



## తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

- కరీంనగర్ వేదికగా కెసిఆర్ ఉద్యమ పిలుపు
- అదో చారిత్రక సన్నివేశమన్న కెటిఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**
దశాబ్దాలపాటు– దగాపడ్డ తెలంగాణ ప్రజల ఆకాంక్షలే లక్ష్యంగా ప్రత్యేక రాష్ట్ర సాధనకు పునాది వేసిన తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు అవుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గుర్తు చేశారు. కరీంనగర్ వేదికగా ఉద్యమ రథసారథి కేసీఆర్ ఆనాడు పూరించిన సమరశంఖం ఢిల్లీ వరకూ ప్రతిధ్వనించిన అపూర్వ సందర్భమది అని పేర్కొన్నారు. తెలంగాణ నలువైపుల నుంచి లక్షలాదిగా తరలివచ్చిన ఆ జనప్రవాహం.. ఓ సముద్రాన్నే తలపించిన చారిత్రక సన్నివేశమది. తెలంగాణ వచ్చేదా సచ్చేదా అని

మిగతా 2వ పేజీలో..

# అదృశ్య శక్తుల బిగి కౌగిలిలో సీఎం రేవంత్ రెడ్డి?

- ప్రధాన పోస్టుల ఎంపికలపై అశక్తత?
- తనవారిని నియమించుకోలేని స్థితి?
- పాతసీఎస్ కొనసాగింపు నచ్చని సీఎం
- ఐనా దారి లేక ఆమెనే కొనసాగింపు?
- గత ప్రభుత్వంలోని కీలక అధికారులే
- కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్య పోస్టుల్లో?
- నియామకాల వెనుక అదృశ్య శక్తి!
- అండగా రాష్ట్ర సర్కారులో కీలకనేత?
- అడుగు ముందుకు వేయకుండా అడ్డుకుంటున్న శక్తులు అసలెవరు?
- ఆయనకు ఢిల్లీలో చక్రం తిప్పే సత్తా?
- సచివాలయ అధికారులలో చర్చలు?



**చెన్నూరి అన్వేష్- (ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త)**
పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో కీలక పోస్టుల్లో పనిచేసిన అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ప్రభుత్వంలో కూడా ఎందుకు కొనసాగించాల్సి వచ్చింది? తనకు నచ్చినవారిని నియమించుకునే విషయంలో ఆయన ఏమైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? తెలియని అదృశ్యశక్తుల ఒత్తిళ్లతోనే వారిని కొనసాగించాల్సి వచ్చిందా? ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో ఇదొక చర్చనీయాంశంగా మారింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పదవుల ఎంపిక విశయంలో స్వీయ నిర్ణయం తీసుకోలేకపో తున్నారా? తన వారిని ఆ పదవుల్లో నియమించుకోలేక అంతర్మథనం చెందుతున్నారా? అంటే అవుననే అంటున్నాయి సచివాలయవర్గాలు. సచివాలయం లో ముఖ్య పోస్టుల్లో నియామకాల విషయంలో ఇది స్పష్టమవుతుందని అంటున్నారు. మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి కొనసాగింపు మొదలుప్రస్తుత ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు ఎంపిక, సీఎం కార్యాలయంలో వీ శేషాద్రి, కేఎస్ శ్రీనివాస రాజు నియామకం, రెవెన్యూ ముఖ్య

మిగతా 2వ పేజీలో..





# ఆపరేషన్ సిందూర్.. సైనికులకు సెల్యూట్

### తిరంగా ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**హైదరాబాద్- నీలగిరివార్త :**
పాక్, పీవోకేలోని టెర్రరిస్టు స్థావరాలను ధ్వంసం చేసిన సైనికులకు సెల్యూట్ చేస్తున్నానని భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. పహల్గాం టెర్రరిస్ట్ ఎటాక్‌కు ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గ్రాండ్ సక్సెస్ అయిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా తిరంగా విజయ యాత్ర చేపట్టాని బీజేపీ పిలుపునిచ్చింది. హై కమాండ్ పిలుపు మేరకు తెలంగాణ బీజేపీ యూనిట్ శనివారం హైదరాబాద్‌లో తిరంగా యాత్ర చేపట్టింది. ట్యాంక్ బండ్ అంబేడ్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ ర్యాలీకి హాజరైన వెంకయ్య నాయుడు మాట్లాడుతూ.. మనది శాంతి కోరుకునే దేశమని.. భారత్ ఎప్పుడూ ఏ దేశం మీద ముందుగా దాడి చేయలేదని అన్నారు. పాక్‌తో

మిగతా 2వ పేజీలో..

## పంద్రాగస్ట్ నుంచి మహిళలకు ఉచిత బస్సులు

- పచ్చదనం, పరిశుభ్రత మన బాధ్యత కావాలి
- 175 నియోజకవర్గాల్లో రైతుబజార్ల ఏర్పాటు
- సేంద్రియ కూరగాయలు అమ్మకం కోసం యత్నం
- కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ ప్రక్రియ
- కర్నూలులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం
- స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు



**కర్నూలు- నీలగిరివార్త :**
ఉచిత బస్సుప్రయాణంపై సిఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని మహిళలందరికీ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణ సదుయం కల్పిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. కర్నూలులో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. ఇల్లు, పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని ప్రజలతో ప్రమాణం చేయించారు. రాష్ట్రంలో పచ్చదనం పెంచాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి నెలా మూడో శనివారం ఇళ్లు, పరిసరాల్లోని శుభ్రతపై దృష్టి పెట్టాలని సూచించారు. పరిశుభ్రత మన జీవితంలో భాగస్వామ్యం కావాలన్నరు. ఇంటితో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అలాగే నీటిని సంరక్షించే కార్యక్రమాల్లో పాల్గొనాలని అన్నారు. ఉద్యోగులు కూడా ప్రతినెలా మూడో శనివారం శుభ్రతపై దృష్టి

మిగతా 2వ పేజీలో..

# మహిళలే దేశానికి ఆదర్శం

- అందుకు ఇందిరాగాంధీ నిదర్శనం
- కోటీశ్వరులను చేయాలన్నదే నా లక్ష్యం
- వీ హబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమంలో సిఎం రేవంత్

**ప్రత్యేక ప్రతినిధి- నీలగిరివార్త :**
మహిళలే దేశానికి ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలనేదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ జేఆర్సీ కన్వెన్షన్‌లో వీహబ్ వుమెన్ యాక్సిలరేషన్ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..కోటిమంది మహిళలు కోటీశ్వరులు అయితే, ఆర్థికంగా రాష్ట్రం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళా శక్తిని ప్రపంచానికి ఇందిరాగాంధీ చూపించారు. రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ చేరుకోవాలంటే కోటి మంది మహిళలు కోటీశ్వరులు కావాలి. మహిళల కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం తీసుకొచ్చాం. ఆడబిడ్డలకు రూ.500కే సిలిండర్ అందిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను మహిళలకే అప్పగించాం. ఈ నెల 21న ఇందిరా మహిళ స్టాళ్లను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిస్తారు. సెర్ప్ సభ్యుల సంఖ్యను కోటి మందికి చేర్చాలి. కార్పొరేట్ కంపెనీలకు డబ్బులు ఇస్తే తీసుకొని పలువురు దేశం విడిచి పారిపోతున్నారు. మహిళలకు ఇచ్చే ప్రతి రూపాయి వడ్డీతో సహా చెల్లిస్తున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు- చేసిన స్టాళ్లను పరిశీలించారు. మహిళలే దేశానికి ఆదర్శం అని అన్నారు. మహిళలు కోటీశ్వరులు కావాలని, మహిళలకు అండగా నిలబడతానని, ఆర్థికంగా ఎదగండని రేవంత్ రెడ్డి సూచించారు. మహిళలు ఆర్థిక శిక్షణ



మిగతా 2వ పేజీలో..



## పాకిస్తాన్‌కు గూఢచర్య సేవలు

యూట్యూబర్ సహా ఆరుగురి అరెస్ట్

**న్యూఢిల్లీ :**
ఇంటిదొంగలు పట్టుబడ్డారు. గూఢచర్యం కేసులో యూట్యూబర్ అరెస్ట్ అయ్యారు. పాకిస్థాన్‌కు గూఢచర్యం చేస్తూ.. భారత్ కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలపై

మిగతా 2వ పేజీలో..

# మిషన్ భగీరథకు మోకాలడ్డు

- ఫ్లోరైడ్ ప్రాంతాలకు విముక్తి పట్టని కాంగ్రెస్
- మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు



**నల్లగొండ - నీలగిరివార్త :**
మిషన్ భగీరథ పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ నివారణ జరిగేదని మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. అయితే కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్రమాన్ని కాంగ్రెస్ కొనసాగించడం లేదన్నారు. ఇంటింటికి నీరు వస్తేనే ఫ్లోరైడ్ దూరం అవుతుందిన జగదీశ్వర్ రెడ్డి అంగీకరించారు. ఇందుకు భగీరథ ఒక్కటే పరిష్కారం అన్నారు. భూగర్భ జలాల వినియోగం తగ్గితేనే ఇది సాధ్యం అన్నారు. శాశ్వత కరువు, ఫ్లోరోసిస్ నివారణకు కృష్ణా జలాలు అందించాలన్న పథకం ముందుకు సాగక పోవడంతో ఫ్లోరైడ్ గ్రామాలకు శాపవిమోచనం కలగడంలేదు. జిల్లాలోని దేవరకొండ, మునుగోడు, ఈ ప్రాంత ప్రజలు ఫ్లోరైడ్‌తో పోరాడుతున్నారు. ఫలితంగా నక్కలగండి ఎత్తిపోతల ద్వారా కృష్ణా జలాలు అందించనున్నట్టు ఆనటి కెసిఆర్ ప్రభుత్వం ప్రకటించి, ముప్పై లక్షలు కేటాయించింది. కానీ ఈ ప్రభుత్వం ఈ పథకాన్ని నేటికీ పూర్తి చేయకపోవడంతో ప్రజలకు మంచినీటి లక్ష్యం నెరవేరడం లేదు. శ్రీశైలం ఎడమగట్టు సొరంగం పథకాన్ని చేపట్టి గ్రావిటీ ద్వారా 30 టీఎంసీల నీరు నల్గొండ జిల్లాలో అదనంగా మూడు లక్షల ఎకరాలకు సాగునీరు, 700 గ్రామాలకు తాగునీరు అందించాలని జిల్లా ప్రజలు ఆందోళన చేపట్టారు. దీంతో గతంలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా శ్రీశైలం కుడి, ఎడమ కాల్వలకు శంకుస్థాపన చేశారు. అయితే కుడి కాలువ పనులు పూర్తయ్యాయి. ఎడమ కాలువ పనులు మాత్రం నత్తనడకన సాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీని పెండింగ్‌లో పెట్టి ఎత్తిపోతల పథకాన్ని చేపట్టడం జరిగింది. శ్రీశైలం సొరంగం పథకాన్ని చేపట్టాలన్న జిల్లా ప్రజల ఆందోళనతో అనుమతిచ్చారు. దీన్ని నాలుగేళ్లలో పూర్తిచేయాల్సి ఉండగా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయించనందున పూర్తికాలేదు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే యాభై ఏళ్లు గడిచినా ఈ ప్రాజెక్టు పూర్తికాదు. కాబట్టి తక్షణమే పూర్తిచేసి అందులో అంతర్భాగమైన నక్కలగండి (లోయర్‌డిండి) రిజర్వాయర్ పనులను వెంటనే ప్రారంభించాలి. ఈ పథకంలో ఎస్ఎల్‌బీసీ

మిగతా 2వ పేజీలో..


## ముంబైలో ఇద్దరు ఐసిస్ ఉగ్రవాదులు

- ఛత్రపతి విమానాశ్రయంలో పట్టుకున్న ఎన్ఐ
- కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవేట



**ముంబై :** పహల్గాం ఘటన నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల కోసం ముమ్మర వేట కొనసాగుతోంది. తాజాగా ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఇద్దరు ఐసిస్ అనుమానిత ఉగ్రవాదులను జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు అరెస్ట్ చేశారు. ఇండోనేషియాలోని జకార్తా నుంచి భారత్‌కు వచ్చిన ఐసిస్ సభ్యులు అబ్దుల్లా ఫయాజ్ షేక్ అలియాస్ డైపర్‌వాలా, తల్హా ఖాన్‌లను అరెస్టు చేసినట్లు

మిగతా 2వ పేజీలో..



## భారత్ దాడులతో తీవ్రంగానే నష్టపోయాం

ఎట్టకేలకు అంగీకరించిన పాక్ ప్రధాని

**ఇస్లామాబాద్ :** భారత్ దాడులపై పాకిస్తాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇన్ని రోజులు బుకాయించిన పాక్.. భారత్ దాడులు చేసిందని ఒప్పుకుంది. శుక్రవారం ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాక్ ప్రధాని షరీఫ్

మిగతా 2వ పేజీలో..

# పాక్ దుర్నీతిని ఎండగట్టేందుకు దౌత్యనీతి

- విదేశాలకు వివరించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం
- ఏడుగురు ఎంపిలతో ఏడు బృందాల ఏర్పాటు
- శశిథరూర్, కనిమోళి, సుప్రీయా సూలెలకు చోటు
- థరూర్ పేరను కావాలనే ఎంపిక చేసిన ప్రభుత్వం



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
భారత్‌పై ఉగ్రవాదాన్ని ఉసిగొల్పుతోన్న పాకిస్థాన్‌ను అంతర్జాతీయంగా ఏకాకిని చేసేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. పాక్ ఉగ్ర కుట్రలను ప్రపంచ దేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నందుకు పాక్‌పై తీసుకుంటున్న దౌత్య చర్యల్లో భాగంగా విదేశాలకు భారత ప్రతినిధి బృందాలను పంపేందుకు కేంద్ర ప్రభుత్వం కొందరిని ఎంపిక చేసింది. వీరంతా వివిధ దేశాలకు వెళ్లి పాక్ ఉగ్ర కుట్రలను వివరిస్తారు. ప్రపంచదేశాలకు వివరించడం కోసం ఏడు అఖిలపక్ష బృందాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ ప్రతినిధుల బృందాలకు నాయకత్వం వహించే ఏడుగురు ఎంపీల పేర్లను శనివారం కేంద్రం ప్రకటించింది. వీరిలో కాంగ్రెస్ నుంచి సీనియర్ నాయకుడు శశిథరూర్ ఉన్నారు. ఈ ఏడుగురిలో ఎంపీలు శశిథరూర్ (కాంగ్రెస్), రవిశంకర్ ప్రసాద్ (భాజపా), బైజయంత్ పాండా (భాజపా) సంజయ్ కుమార్ ఝా(జేడీయూ), కనిమొళి (డీఎంకే), సుప్రియా సూలే (ఎన్సీపీ - ఎస్పీ), శ్రీకాంత్ శిందే (శివసే)లు ఉన్నారు. వీరంతా విదేశాల్లో భారత బృందాలకు నాయకత్వం వహించనున్నట్లు కేంద్రం వెల్లడించింది. వీరి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన మొత్తం ఏడు గ్రూపులు 10 రోజుల వ్యవధిలో ఐదు దేశాలకు వెళ్తాయి. ఈవిషయంపై కేంద్ర ప్రభుత్వం విపక్షాలతో చర్చలు జరిపి బృంద సభ్యులను ఎంపిక చేసింది. వీరు మే 22న విదేశాలకు బయలుదేరి జూన్ మొదటివారంలో తిరిగి వచ్చే అవకాశం ఉంది. ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్థాన్ ఏవిధంగా మద్దతు పలుకుతోందనే విషయాన్ని.. ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదంపై భారత్ జరిపిన పోరాటాన్ని పలు ఆధారాల ద్వారా విదేశాలకు

మిగతా 2వ పేజీలో..

## లాడెన్‌ను అంతమొందించినట్లే.. ఉగ్రమూకలను అణచివేశాం

- ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్



2 లో..



## మనం శక్తిమంతులం అయితేనే గుర్తింపు

- ఆపరేషన్ సిందూర్‌తో మన శక్తిని చాటాం
- ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్

**జయపుర :** ఆపరేషన్ సిందూర్‌తో మన శక్తి సామర్థ్యాలు ఏమిటో ప్రపంచానికి తెలిసిందని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ పేర్కొన్నారు. శక్తిసామర్థ్యాలు ఉన్నప్పుడే ప్రపంచం మన మాట వింటుందని మోహన్ భాగవత్ అన్నారు. భారత్‌లో త్యాగాలతో కూడిన సంప్రదాయం కొనసాగుతుందని..

మిగతా 2వ పేజీలో..

# త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

- మెట్రో ఛార్జీల పెంపును పరిశీలిస్తాం
- హైదరాబాద్ అభివృద్ధిపై సమీక్షలో మంత్రి పొన్నం



**హైదరాబాద్- నీలగిరివార్త :**
తెలంగాణ రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు త్వరలో పంపిణీ చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. అలాగే, మెట్రో టికెట్ ధరల పెంపుపై కూడా తన దృష్టికి వచ్చిందని అన్నారు. వయబుల్ కాని కారణంగా మెట్రో ఛార్జీలు పెంచినట్లుగా వారు చెబుతున్నారు.. దానిపై ప్రభుత్వం సమిక్ష చేస్తుంది.. హైదరాబాద్ ఇంఛార్జ్ మంత్రిగా తాను కూడా ఛార్జీలు తగ్గించమని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేస్తాను అని వెల్లడించారు. నగర అభివృద్ధిపై మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన జీహెచ్ఎంసీ సమిక్ష సమావేశం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధి పనులపై చర్చించాం అని తెలిపారు. ప్రాజెక్టులను వేగంగా ముందుకు తీసుకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించాను.. వర్షాకాలంలో వచ్చే సమస్యలను తగ్గించేలా క్షేత్ర స్థాయిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించాం.. ఇక, నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేస్తాం.. స్ట్రీట్ లైట్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించాం.. అలాగే, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు ఇప్పటి వరకు ఇంటిని ఆక్యూపై చేసుకొని వారి విషయంలో ఏం చేయాలనే అంశంలో ఆలోచిస్తున్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇదిలా వుంటే రాష్ట్రంలో కొత్త టెక్నాలజీ అనుసంధానం చేస్తూ కోటి రేషన్ కార్డులన్నింటిని ఎటిఎం తరహా స్మార్ట్(చిప్) కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్న ప్రభుత్వ సంకల్పం మరింత జాప్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. రేషన్ పక్రియను మరింత సులభతరం చేసే చర్యల్లో స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై గత కొన్ని నెలలుగా ఎంతో కసరత్తు చేసింది. ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పలు రాష్ట్రాల్లో అమలు అవుతున్న తీరుతెన్నులను

మిగతా 2వ పేజీలో..

## త్వరలో కొత్త రూ 20 నోట్లు

**ముంబై :** దేశంలో కొత్త 20 రూపాయల నోట్లు రాబోతున్నాయి. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో రూ.20 డినామినేషన్ నోట్లను విడుదల చేస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. రాబోయే నోట్ల డిజైన్, ఫీచర్లు ప్రస్తుతం మహాత్మాగాంధీ (కొ) సిరీస్ చెలామణిలో ఉన్న మాదిరిగానే ఉంటాయని ఆర్బీఐ వెల్లడించింది. రాబోయే కొత్త నోట్లతో పాటే పాత నోట్లు చలామణి అవుతాయి. ఇందులో ఎలాంటి ఇబ్బంది ఉండదు.

## పాక్ దుర్నీతిని ఎండగట్టేందుకు దౌత్యనీతి

మొదటి పేజీ తరువాయి

వివరించనున్నట్లు సమాచారం. ఈ బృందాలు ముఖ్యంగా ఐదు అంశాలను ప్రపంచ దేశాలకు వివరించ నున్నారు. ఆపరేషన్ సిందూర్ చేపట్టడానికి కారణమైన పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలు, పాక్ బెదిరింపులకు ధీటుగా భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ఎలా చేపట్టిందో వివరించడం, భవిష్యత్తులో భారత్‌పై ఉగ్రదాడులు జరిగితే ప్రభుత్వం తీసుకునే చర్యలపై స్పష్టత ఇవ్వనున్నారు. అలాగే ఆపరేషన్ సమయంలో ఉగ్రవాద స్థావరాలను మాత్రమే కచ్చితంగా లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని, పౌరులకు ఎలాంటి హానీ చేయలేదని స్పష్టతనివ్వడం చేస్తారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ..ఉగ్రవాదులకు సహకరించడంలో ఎన్నో ఏళ్లుగా పాకిస్థాన్ అనుసరిస్తున్న పాత్రను.. దానివల్ల ప్రపంచదేశాలకు పొంచిఉన్న ముప్పును కూడా ఈ సందర్భంగా వివరించడం జరుగుతుంది. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్.. పాక్‌పై అనేక దౌత్య చర్యలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం రద్దు, పాక్ పౌరులను తిరిగి స్వదేశానికి పంపడం, వాణిజ్య సంబంధాలు రద్దు చేసుకోవడం వంటి చర్యలు చేపట్టింది. అనంతరం ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడులు చేసి, ధ్వంసం చేసింది. ఈ క్రమంలోనే ఆపరేషన్ సిందూర్‌పై కేంద్రం విదేశాల రాయబారులు, మంత్రులకు ప్రత్యేక వివరణ ఇచ్చింది. ఆ ప్రతినిధుల బృందాలకు ఏడుగురు ఎంపీలు నాయకత్వం వహిస్తుండగా.. వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శశిథరూర్ కూడా ఉన్నారు. అయితే కాంగ్రెస్ పంపిన జాబితాలో అసలు థరూర్ పేరు లేకపోవడం గమనార్హం. పాక్‌ను ఎండగట్టేందుకు పంపే బృందం కోసం పేర్లు పంపాలని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు మే 16న కాంగ్రెస్‌ను కోరగా, అదేరోజున కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ నాలుగు పేర్లు పంపారు. వారిలో కేంద్ర మాజీ మంత్రి ఆనంద్ శర్మ, రాజ్యసభ ఎంపీ డాక్టర్ సయ్యద్ నజీర్ హుస్సేన్, లోక్‌సభ ఎంపీ రాజా బ్రార్, మరో నేత గౌరవ్ గొగొయ్ ఉన్నారని ఆ పార్టీ నేత జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఆ జాబితాలో థరూర్ పేరు లేదు. అయితే శనివారం కేంద్రం విడుదల చేసిన తుది జాబితాలో వారి పేర్లేవీ లేవు. కానీ తిరువనంతపురం ఎంపీ శశిథరూర్‌కు మాత్రం అనూహ్యంగా చోటు- దక్కింది. ఇటీవలి పరిణామాలపై దేశం విధానాన్ని వివిధ దేశాలకు వివరించేందుకు వెళ్తున్న బృందానికి నాయకత్వం వహించడం గౌరవంగా భావిస్తున్నాను. దేశ ప్రయోజనాలతో ముడిపడిన సందర్భాల్లో అక్కడ నా అవసరం ఉంటే.. నేను అందుబాటులో ఉంటా. జైహింద్ అని థరూర్ ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.

## పాకిస్తాన్‌కు గూఢచర్య సేవలు

మొదటి పేజీ తరువాయి

హరియాణాలో ఆరుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వారిలో ఒక మహిళా యూట్యూబర్ కూడా ఉన్నారని శనివారం వెల్లడించారు. వీరంతా పాక్ నిఘా సంస్థ ఐఎస్‌ఐకు చెందినవారితో తరచూ సంప్రదింపులు జరుపుతున్నారని, శత్రుదేశానికి సున్నితమైన సమాచారం చేరవేస్తున్నారని తెలిపారు. ఆ ఆరుగురిని హరియాణాలోని వివిధ ప్రాంతాల నుంచి అదుపులోకి తీసుకున్నారు.హిస్సార్ ప్రాంతం నుంచి అరెస్టయిన మహిళా యూట్యూబర్ పేరు జ్యోతి మల్హోత్రా అని పోలీసులు తెలిపారు.ప్రస్తుతం న్యాయస్థానం ఆమెకు ఐదు రోజుల పోలీసు రిమాండ్ విధించింది. ఆమె ఒక ట్రావెల్ బ్లాగర్, యూట్యూబర్. ఆమె పాక్‌లో పలుమార్లు పర్యటించారు. వాట్సాప్, టెలిగ్రామ్, స్నాప్‌చాట్ వంటి మెసేజింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో పాక్ వ్యక్తులతో దేశ భద్రతకు ముప్పు తెచ్చే సమాచారాన్ని చేరవేసిందని అధికారులు ఆరోపించారు. 2023లో పాక్‌కు వెళ్లిన బృందంలో తనను కూడా ఎంపిక చేశారని, అప్పుడు అహ్సన్ ఉర్ రహీమ్ అలియాస్ డానిష్‌ను కలిశానని విచారణలో అంగీకరించినట్లు చెప్పారు. భారత్‌కు వచ్చిన తర్వాత అతడితో సంప్రదింపులు కొనసాగించింది. అహ్సన్ సూచన మేరకు ఆమె.. అలీ అహ్సన్ అనే వ్యక్తిని కలుసుకుంది. పాక్ నిఘా, రక్షణ విభాగాలకు చెందిన వ్యక్తులను ఆమెకు అతడు పరిచయం చేశాడని సమాచారం. ఎవరి కంటాపడకుండా ఉండేందుకు తన పాకిస్థానీ కాంటాక్ట్‌ల వివరాలను ఇతర పేర్లతో సేవ్ చేశానని ఆమె అంగీకరించినట్లు తెలుస్తోంది. ఆమె నిరంతర సంబంధాలు అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్ ఉల్లంఘన కిందికే వస్తుందని పోలీసులు వెల్లడించారు. ఆమె పంపిన సమాచారం, ఇతరుల ప్రమేయం గురించి అధికారులు ఆరా తీస్తున్నారు.కాగా.. అరెస్టయిన వారిలో పటియాలలోని ఖల్సా కళాశాలలో చదువుతోన్న దేవేంద్ర సింగ్ ధిల్లాన్ కూడా ఉన్నాడు. మే 12న తన ఫేస్‌బుక్ ఖాతాలో గన్, పిస్టోల్ చిత్రాలను పోస్టు చేశాడు. దీంతో పోలీసులు అతడిని అరెస్టు చేశారు. అతడిని విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. గతేడాది నవంబరులో కర్తార్‌పూర్ కారిడార్ ద్వారా పాక్ కు వెళ్లి అక్కడి ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అధికారులతో భారత్‌కు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు అంగీకరించాడు. అందుకు పాక్ అధికారులు పెద్దమొత్తంలో డబ్బు ముట్టజెప్పినట్లు తెలిపాడు. పటియాలా మిలిటరీ కంటోన్మెంట్‌కు సంబంధించిన చిత్రాలను సైతం అతడు పాక్ అధికారులకు అందించాడని తెలుస్తోంది.

## ముంబైలో ఇద్దరు ఐసిస్ ఉగ్రవాదులు

మొదటి పేజీ తరువాయి

అధికారులు పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి విమానాశ్రయంలోని టెర్మినల్ 2 వద్ద వీరు అనుమానాస్పదంగా తచ్చాడుతుండడంతో ఇమిగ్రేషన్ బ్యూరో అధికారులు అడ్డుకున్నారు. ఐసిస్ స్లీపర్ సెల్ విభాగంతో వీరికి సంబంధాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. తదుపరి చట్టపరమైన చర్యల కోసం ఇద్దరు నిందితులను ప్రత్యేక కోర్టు ముందు హాజరుపరచనున్నారు. 2023లో మహారాష్ట్రలోని పుణేలో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైసెస్ (ఐఈడీలు) తయారీ, పరీక్షలకు సంబంధించిన కేసులో స్థానిక పోలీసులు ఇప్పటికే వీరిని గాలిస్తున్నట్లు సమాచారం. అప్పట్లో వీరు భారత్‌లో ఉన్న స్లీపర్ సెల్స్‌తో దేశంలో ఉగ్ర కుట్రలకు ప్రణాళికలు రచించినట్లు వెల్లడించారు. అదే ప్రదేశంలో స్లీపర్ సెల్స్‌కు బాంబు తయారీ శిక్షణ వర్క్‌షాప్‌ను నిర్వహించారని అధికారులు తెలిపారు. వారిని పట్టుకోవడానికి సమాచారం ఇచ్చిన వారికి ఒక్కొక్కరికి రూ.3 లక్షల నగదు బహుమతిని కూడా ప్రకటించినట్లు తెలుస్తోంది. గత రెండేళ్లుగా పరారీలో ఉన్న వీరు భారత్-పాక్ ఉద్రిక్తతల సమయంలో ముంబయికి రావడానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్ఐఏ అధికారులు పేర్కొన్నారు. వీరితో కలిపి ఇప్పటివరకు 10మంది ఐసిస్ సభ్యులను అదుపులోకి తీసుకున్నట్లు- తెలిపారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలనే భారత ప్రభుత్వ లక్ష్యం నెరవేర్చడం కోసం ఎన్ఐఏ తీవ్రంగా ప్రయత్నిస్తోందని అధికారులు పేర్కొన్నారు. భారత్‌లో ఐసిస్ కార్యకలాపాలను నిర్వీర్యం చేయడానికి ఏజెన్సీ చేస్తున్న ప్రయత్నాలలో ఈ అరెస్టులు ఒక ప్రధాన ముందడుగని తెలిపారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఎన్ఐఏ బృందాలు ఉగ్రవాదుల జాడ కోసం జమ్మూకశ్మీర్ అంతటా జల్లెడ పడుతున్నాయి. శనివారం స్థానిక అధికారులతో కలిసి ఉత్తరకశ్మీర్‌లోని కుప్వారా, శ్రీనగర్, గందర్‌బాల్, బారాముల్లా సహా 10 ప్రదేశాల్లో సోదాలు చేపట్టినట్లు- అధికారులు పేర్కొన్నారు. మరోవైపు పంజాబ్‌లోని బబ్బర్ ఖల్సా ఉగ్రవాద సంస్థకు చెందిన 15 ప్రదేశాలపై ఎన్ఐఏ బృందాలు దాడులు చేశాయి.

## మనం శక్తిమంతులం అయితేనే గుర్తింపు

మొదటి పేజీ తరువాయి

దీన్ని మనం కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. రాజస్థాన్‌లోని జయపురలో నిర్వహించిన రవినాథ్ మహారాజ్ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన ఆయన.. ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో త్యాగాల సంప్రదాయం కొనసాగుతోంది. ఈ మేరకే మనం అందరు దేవుళ్లను పూజిస్తున్నాం. ప్రపంచ దేశాల్లో భారత్ పురాతనమైనది. అందుకే మన దేశానికి పెద్దన్నయ్యగా ప్రత్యేక స్థానం ఉంది. ప్రపంచ శాంతి కోసం భారత్ పాటుపడుతోంది. అయితే మనం పాటించే సంస్కృతీ సంప్రదాయలను, విశ్వాసాలను, మత సామరస్యాలను ప్రపంచానికి బోధించాల్సిన బాధ్యత కూడా మనపై ఉందని ఆర్ఎస్ఎస్ చీఫ్ పేర్కొన్నారు. ఇటీవల నెలకొన్న భారత్-పాక్ ఉద్రిక్తతలపై మోహన్ భాగవత్ ప్రస్తావిస్తూ.. మనం మరింత శక్తిమంతంగా ఉండాలని హితవు పలికారు. 'భారత్ ఎవరినీ ద్వేషించదు. కానీ అధికారం ఉంటేనే ఈ ప్రపంచం మన మాట వింటుంది. ఇదే ప్రపంచ స్వభావం. కాబట్టి విశ్వశాంతి కోసం మనం మరింత దృఢంగా తయారు కావాలి. భారత్-పాక్ ఉద్రిక్తతల అనంతరం ప్రపంచానికి మనమేంటో చూపించాం' అని మోహన్ భాగవత్ వ్యాఖ్యానించారు. మం ఎవరి జోలికి వెళ్లం...ఎవరైనా మన జోలికి వస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

# లాడెన్‌ను అంతమొందించినట్లే.. ఉగ్రమూకలను అణచివేశాం

### ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్



**లక్నో :** ఆపరేషన్ సిందూర్ ..లాడెన్‌ను అంతమొందించిన ఘటనతో ఉపరాష్ట్రపతి ధన్‌కడ్ పోల్చారు. అమెరికా కూడా ఇలాగే లాడెన్‌ను మట్టుపెట్టగా భారత్ కూడా అదే చేసిందన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలను భారత్ ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో ఉగ్రవాది బిన్ లాడెన్‌ను అమెరికా హతమార్చిన ఘటనతో ఆపరేషన్ సిందూర్‌ను పోల్చారు. భారత్ మునుపెన్నడూ లేని విధంగా పాక్‌లోకి చొచ్చుకొని వెళ్లి మరీ ఉగ్రమూకలను ఏరివేసిందని వ్యాఖ్యానించారు. 2011, మే 2న అమెరికా దళాలు ఇదేవిధంగా వ్యవహరించాయని లాడెన్ పేరు ప్రస్తావించకుండా మాట్లాడారు. ప్రపంచానికి తెలిసేలా భారత్ చేసి చూపించింది. శాంతియుత వాతావరణానికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉగ్రవాదుల్ని తుదముట్టించడం ద్వారా ఒక బెంచ్ మార్క్‌ను నిర్ణయించిందని ఉత్తర్‌ప్రదేశ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ధన్‌ఖడ్ పేర్కొన్నారు. భారత్ ఎంతో కచ్చితత్వంతో దాడులు చేసిందని, ఉగ్రమూకలకు మాత్రమే నష్టం వాటిల్లిందని అన్నారు. అమెరికా చరిత్రలో అత్యంత విషాద ఘటనగా మిగిలిన వరల్డ్ ట్రేడ్ సెంటర్‌పై సెప్టెంబర్ 11, 2001లో అల్‌ఖైదా జరిపిన ఉగ్ర దాడిలో సుమారు మూడు వేల మంది ప్రాణాలు కోల్పోయారు. వేల మందిని పొట్టన పెట్టుకున్న అల్‌ఖైదా అధినేత బిన్ లాడెన్‌ను 2011 మే 2న అమెరికా దళాలు హతమార్చిన విషయం తెలిసిందే. యూఎస్ నేవీ సీల్ బృందం ప్రత్యేక కమాండో ఆపరేషన్ చేపట్టి అబోట్టాబాద్ కాంపౌండ్‌లో నక్కిన లాడెన్‌ను మట్టుబెట్టింది. నాటి అధ్యక్షుడు బరాక్ ఒబామా గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో 'ఆపరేషన్ నెప్ట్యూన్ స్పియర్' పేరిట లాడెన్‌ను హతం చేశారు. భారత ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించే దేశాల ఆర్థిక వ్యవస్థలకు సాయం చేయలేమని ధన్‌ఖడ్ అన్నారు. మనలో ప్రతి ఒక్కరు ఆర్థిక జాతీయవాదం గురించి ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. పాకిస్థాన్‌కు వత్తాసు పలికిన తుర్కియే, అజర్‌బైజాన్‌లపై భారత్‌లో బాయ్‌కాట్ నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ తరుణంలో ఉపరాష్ట్రపతి వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# సిఎంతో నోబెల్ గ్రహీత అభిజిత్ భేటీ

- త్వరలో తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు
- బోర్డులో భాగస్వామి కావాలని రేవంత్ అభ్యర్థన



**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఆర్థికశాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. త్వరలో తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డు ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. ఈ బోర్డులో భాగస్వామ్యం కావాలని అభిజిత్ బెనర్జీని కోరగా అందుకు ఆయన అంగీకరించారు. ఫ్యూచర్ సిటిలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపార వేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని సలహా ఇచ్చారు. ఆర్థిక శాస్త్ర నిపుణుడు, నోబెల్ అవార్డు గ్రహీత అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో చేపట్టిన పథకాలు, రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై కాసేపు ముచ్చటించారు. శనివారం బంజారాహిల్స్ లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు,ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక వృద్ధి, ఆదాయాన్ని పెంచేందుకు ఉన్న మార్గాలు, ఆర్థిక క్రమశిక్షణ, పట్టణాభివృద్ధి, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి సృష్టించడంతో పాటు తదితర అంశాలు ఈ సందర్భంగా చర్చకు వచ్చాయి. శతాబ్దాల చరిత్ర ఉన్న హైదరాబాద్ విజన్‌ను, ఇక్కడ తయారయ్యే ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆదరణ గురించి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆయనకు వివరించారు. తెలంగాణకు సంబంధించిన విశిష్టతను, ఇక్కడున్న అనుకూలతలను ప్రపంచమంతటా చాటిచెప్పాల్సిన అవసరం ఉందన్నారు.మహిళా స్వయం సహాయక సంఘాలు, రైతుల సాధికారత, యువతకు ఉద్యోగాలతో పాటు స్కిల్ డెవెలప్మెంట్ దిశగా ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక చర్యలను ప్రస్తావించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఏర్పాటు- చేయనున్న తెలంగాణ రైజింగ్ విజన్ బోర్డులో భాగస్వామ్యం పంచుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అభిజిత్ బెనర్జీని ఆహ్వానించారు. భవిష్యత్తు విజన్ రూపకల్పనలో ఇతర ప్రముఖులతో పాటు- తమ అనుభవాలను పంచుకోవాలని కోరారు. గొప్ప విజన్‌తో ముందుకు సాగుతున్నారని అభిజిత్ బెనర్జీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశంసించారు. ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు బోర్డులో చేరడానికి సమ్మతించారు. పోలీస్, మున్సిపల్ శాఖల్లో ట్రాన్స్‌జెండర్ల నియామకం, ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియాను సర్వీస్ సెక్టార్ గా అభివృద్ధి చేసే ప్రణాళికను ఎంచుకోవటం, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయటం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతకు అద్దం పట్టిందని అభిజిత్ బెనర్జీ ముఖ్య మంత్రిని అభినందించారు. భారత్ ఫ్యూచర్ సిటిలో ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్, సృజనాత్మకతను భాగం చేయాలని అభిజిత్ బెనర్జీ సూచించారు. సంప్రదాయ చేతివృత్తుల వారిని ఆధునిక వ్యాపారవేత్తలుగా మార్చేందుకు ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు నిర్వహించాలని అభిప్రాయపడ్డారు.అత్యాధునిక సాంకేతికత, సోషల్ మీడియా, మార్కెటింగ్ నైపుణ్యాలతో వారిని వృద్ధి చేయాలన్నారు.

# అదృశ్య శక్తుల బిగి కౌగిలిలో సీఎం రేవంత్ రెడ్డి?

మొదటి పేజీ తరువాయి

కార్యదర్శిగా నవీన్ మిట్టల్ కొనసాగింపులో రేవంత్ రెడ్డి ప్రమేయం అంతంత మాత్రమేనని అంటున్నాయి విశ్వసనీయ వర్గాలు. అదృశ్య శక్తులు రేవంత్‌నునడిపిస్తున్న పరిస్థితి కొనసాగుతుందని అందుకే కీలకమైన పోస్టులకు అధికారుల ఎంపికలో ఆయన మాట నెగ్గడం లేదనే టాక్ సచివాలయవర్గాల్లో విస్తృతంగా నడుస్తున్నది.

**కొత్త ప్రభుత్వ ఏర్పాటు అద్భుతాలు జరుగుతాయని ఊహలు?**

తెలంగాణలో బీఆర్ఎస్ ఓటమిపాలై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కాగానే అద్భుతాలు జరుగుతాయని అందరూ ఊహించారు. అందులో సచివాలయం ఉద్యోగులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు కూడా ఉన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నియమితులైన ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారిని తొలగించకుండా కొనసాగించడం ప్రభుత్వం వచ్చిన తొలి నాళ్లలో సచివాలయం ఉద్యోగులను ఆశ్చర్యానికి గురిచేసింది. రెండు మూడు నెలలు వేచి చూసిన తరువాత ఇక ఆమెను పంపించడం కష్టం, రిటైర్మెంట్ అయ్యే వరకు కొనసాగుతుందనే నిర్ణయానికి వచ్చారు. గత ప్రభుత్వం కాపు నాయకుల అండదండలతో కీలకమైన పదవిని దక్కించుకున్న ఆమె ఈ ప్రభుత్వంలో కూడా ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పుతున్న నాయకుడి ఆశీస్సులతో కొనసాగారనే చర్చలు అప్పట్లోనే వినిపించాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఒక వెలుగు వెలిగిన రిటైర్డ్ అధికారి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో ప్రముఖ నాయకుడిగా చలామణి అవుతున్నారు. ఆయన ఆశీస్సులతో పాటు ఇక్కడి ప్రభుత్వంలోని ఒక పెద్ద మనిషి సహకారంతో సునాయసంగా తన పదవీకాలం పూర్తి చేసుకున్నారని అంటున్నారు. ఈమె పనితీరు విషయంలో రేవంత్ రెడ్డి అసహనంతో ఉండేవారని, తన సమీక్షా సమావేశాల్లో కూడా పెద్దగా ప్రాముఖ్యం ఇచ్చేవారు కాదని సీనియర్ అధికారులు గుర్తు చేసుకుంటున్నారు. ఆమె స్థానంలో రామకృష్ణారావు కూడా ఆ ఢిల్లీ పెద్ద ఆశీస్సులతోనే ఆయన నియామకం జరిగిందని ఇక్కడున్న ప్రభుత్వంలో ని ఒక పెద్దమనిషి కూడా తన వంతు సహకారం అందించారని వారు పేర్కొంటున్నారు.

**ఢిల్లీలోని కీలక నేత అండతో శేషాద్రి!**

గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎంవో కార్యాలయంలో శేషాద్రి పనిచేశారు. ముక్కుసూటి అధికారి, నిజాయితీ పరుడు అనే పేరు ఉన్నప్పటికీ, సీఎంవోలో కొనసాగించే పరిస్థితి లేదంటున్నారు. నెలలకొద్దీ కాలంగా ఫైళ్లు మూలుగుతున్నాయని తొందరగా వాటిని పరిష్కరించడంలో చొరవ లేదని ప్రజా ప్రతినిధులే బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. ఈయన కొనసాగింపు వెనకాల పలు కథనాలు విన్పిస్తున్నాయి. ఇక మాజీ ఐఏఎస్‌అధికారి కేవస్ శ్రీనివాసరాజు ఏపీప్రభుత్వంలో టీటీడీ ఎగ్జిక్యూటివ్ అధికారి పోస్టు ఆశించగా, ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుముఖత వ్యక్తంచేయలేదని టీడీపీ ముఖ్య నాయకులు అంటున్నారు. రాజు తన పదవికి గత ఏడాది జూన్ నెలలో వీఆర్ఎస్ సమర్పించిన విషయం తెలిసిందే! ఆ మరుసటి నెల జూలైలోతెలంగాణ ప్రభుత్వంలో సలహాదారుడిగా నియమితులైన విషయం సాదృశ్చికం.ఏ అదృశ్య శక్తి పనిచేసిందో తెలియదు కానీ ఈ ఏడాది మే 1 న తెలంగాణ సీఎంవో ముఖ్యకార్యదర్శిగా నియమితులైన నేపథ్యం.అప్పటికే శేషాద్రి ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న స్థితిలో చిత్తూరు జిల్లా వాసి రాజును నియమించడం ఏంటని తెలంగాణ వాదులు చర్చించుకున్నారు. జ్యూడిషియరీలో కీలక పదవిలో పనిచేసిన పెద్దాయన సిఫారసు మేరకు సీఎంవోలో ముఖ్య కార్యదర్శి గా పోస్టు కొట్టేశారనే చర్చ సచివాలయంలో జోరుగానే సాగింది.

**మిట్టల్ కొనసాగింపుపై కూడా విమర్శలు?**

ధరణి వెబ్ పోర్టల్ కేసీఆర్ కుటుంబ కల్పతరువుగామారిందని తెలంగాణ రైతులపాలిట ఉరితాడుగా మారిందని ప్రతిపక్షంలో ఉన్న రేవంత్ రెడ్డి మొదలు కాంగ్రెస్ పెద్దలు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు లక్షల ఎకరాల్నిపంచిపెడితే,ఆ భూముల్ని ధరణి పేరుతో కేసీఆర్ కుటుంబం గుంజుకుని లక్షల కోట్ల రూపాయలు వెనకేసుకుందని రేవంత్ విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో భూముల క్రమబద్ధీకరణ,వివాదాస్పద ప్రభుత్వ భూములు పరాధీనం, కేసీఆర్ కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా రెవెన్యూ ముఖ్య కార్యదర్శిగా, సీసీఎల్ఏ గా విధుల నిర్వహణ కొనసాగించారని కాంగ్రెస్ నాయకులే విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తరువాత నవీన్ మిట్టల్ ను తప్పించి ప్రాధాన్యం లేని శాఖకు పంపిస్తారని చాలా మంది ఊహించారు. కానీ అందరి అంచనాలూ తలకిందులు అయ్యాయి. ఇప్పటికీ రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శిగా,సీసీఎల్ఏ గా ఆయనే కొనసాగుతుండటాన్ని కాంగ్రెస్ శ్రేణులు,గత ప్రభుత్వంలో దగాపడ్డట్లు చెప్పుకొంటున్న రైతులు జీర్ణించుకోలేకపోతున్నారు. వేలాది ఎకరాల విలువైన భూ కుంభకోణాల వెనకాల ఈయన హస్తం ఉందని, ఎందుకు కొనసాగిస్తున్నారో? అర్థం కావడం లేదని కాంగ్రెస్ నాయకులే అంతర్మథనం చెందుతున్నారని తెలిసింది. ఈయన కొనసాగింపు వెనకాల కూడా అదృశ్య శక్తి ఉందని, ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల ఆశీస్సులతో దర్జాగా కొనసాగుతున్నాడని అంటున్నారు.

**మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌పైనా చర్యల్లేవు!**

మున్సిపల్ వ్యవహారాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌పై కఠిన చర్యలు ఉంటాయని అందరూ భ్రమపడ్డారు. ప్రభుత్వం వచ్చిన కొత్తలో విచారణ, చర్యలు అంటూ నానా హడావుడి జరిగింది. ఇప్పుడాయన విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఇసుమంతైనా చర్యలు తీసుకోలేదని ఉద్యోగులే వ్యాఖ్యానిస్తుండటం విశేషం. ఇవన్నీ గమనిస్తే ప్రభుత్వంలో కీలక పదవుల ఎంపిక విషయంలో కానీ, అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యల విషయంలో కానీ రేవంత్ రెడ్డి అడుగు ముందు వేయకుండా అడ్డుకుంటున్న శక్తులు ఎవరనే దానిపై విస్తృతంగా చర్చ రాజకీయ పరిశీలకుల్లో తీవ్రస్థాయిలో జరుగుతున్నది.

# పంద్రాగస్ట్ నుంచి మహిళలకు ఉచిత బస్సులు

మొదటి పేజీ తరువాయి

పెట్టాలన్నారు. రైతుబజార్లను 1999లో తానే ఏర్పాటు చేశాను. రైతులకు గిట్టుబాటుధర రావాలి.. నియోగదారులకు తక్కువ ధరకే నాణ్యమైన ఉత్పత్తులు అందజేయాలనే ఒక మంచి ఉద్దేశంతో ఏర్పాటు చేశామని అన్నారు. మేం తెచ్చిన రైతు బజార్ల వల్ల రైతులు లబ్ధి పొందారు, వినియోగదారులకు కూడా ఎంతో మేలు జరిగిందన్నారు. మరిన్ని రైతు బజార్లను ఏర్పాటుచేస్తామని అన్నారు. కర్నూలు సి క్యాంప్ రైతు బజారును రూ.6 కోట్లతో ఆదర్శ రైతుబజారుగా అభివృద్ధి చేస్తామని అన్నారు.. పక్కనే ఉన్న స్థలంలో అండర్ గ్రౌండ్ పార్కింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా సి క్యాంప్ రైతుబజార్‌లో ఏర్పాటు- చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులు, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. కూరగాయల వ్యర్థాలతో ఎరువుల తయారీ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం ధనలక్ష్మి నగర్‌లో ఉద్యానవనం అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 125 రైతు బజారులు ఉన్నాయి. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రైతు బజార్లు ఏర్పాటు చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. రైతు బజార్లకు సేంద్రియసాగులో పండించిన కూరగాయలు వచ్చేలా చూస్తామని చెప్పారు. ప్రపంచం గర్వించేలా విశాఖలో యోగా డే నిర్వహిస్తాం.. ప్రధాని మోదీ కూడా వస్తున్నారు. యోగా డేను నెలరోజులపాటు నిర్వహిస్తాం. ప్రజలకు శిక్షణ ఇస్తాం అని బాబు అన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకు అరగంట యోగా చేయాలని కోరుతున్నా. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో యోగా శిక్షణ ఇస్తాం. నెట్ జీరో వేస్ట్ కోసం ప్రజలంతా ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య రక్షణకు ఇదొక్కటే మార్గమని అన్నారు. ప్రపంచంలో ఏ వస్తువూ వృథా కాదు.. అన్నీ ఏదో ఒక రూపంలో ఉపయోగపడతాయి. తడిచెత్త, పొడి చెత్తను వేరు చేయాలని అన్నారు. అక్టోబరు 2 నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చూడాలని ఆదేశించానని అందుకు ప్రజలంతా సహకరించాలని అన్నారు.. చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేస్తున్నాం.. రెండు ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. రాజమహేంద్రవరం, విజయవాడ, నెల్లూరు, కడపలోనూ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నట్లు సిఎం వెల్లడించారు. డ్వాక్రా, మెప్మా మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారుతున్నారు. గ్రామాల్లో చెత్తను ఎరువుగా మార్చే కేంద్రాలు ఏర్పాటు- చేస్తున్నాం. చెత్తను వేరు చేసి రీసైక్లింగ్‌కు పంపిస్తే.. వాటిని మళ్లీ వాడతారు. జపాన్‌లో ఎక్కడా రోడ్ల మీద కాగితం కనిపించదు.. అదీ సామాజిక బాధ్యత. ఆ దేశంలో రోడ్డుపై పేపర్ కనిపిస్తే ఇంటికి తీసుకెళ్లి చెత్తబుట్టలో వేస్తారు. మన రాష్ట్రంలో కూడా ప్రజల్లో చైతన్యం రావాలని చంద్రబాబు అన్నారు. రాష్ట్ర మంత్రులు నారాయణ, ఎన్ఎండీ ఫరూఖ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, జిల్లా కలెక్టర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు కర్నూలు చేరుకున్న సీఎం చంద్రబాబుకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, మంత్రులు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు.

# మిషన్ భగీరథకు మోకాలడ్డు

మొదటి పేజీ తరువాయి

సొరంగమార్గం ద్వారావచ్చే 4వేల క్యూసెక్కుల లో 3వేల క్యూసెక్కులను దిగువ డిండి (నక్కల గండి) జలాశయం నుంచి రెండు స్టేజీలలో ఎగువ డిండికి 30 టీఎంసీల నీటిని ఎత్తిపోసి 3.4 లక్షల ఎకరాలకు సాగునీరందించే సౌకర్యం ఉన్నది. శ్రీశైలం సొరంగ మార్గం ద్వారా వచ్చే నీటిని నక్కలగండి (చందంపేట మండలం) వద్ద 7. టీఎంసీల సామర్థ్యంతో లోయర్ డిండి రిజర్వాయర్‌ను ఏర్పాటు చేస్తారు. అక్కడి నుంచి ఎడమ కాలువ ద్వారా ఏఎమ్మార్పీకి సరఫరా చేస్తారు. గోనబోయినపల్లి సమీపంలోని మేళ్లచెరువును మిడ్ డిండి రిజర్వాయర్‌గా 11 టీఎంసీల సామర్థ్యంతో నిర్మిస్తారు. మిడ్ డిండి నుంచి 12.75 కిలోమీటర్ల సొరంగం ద్వారా పంప్‌హౌస్‌కు నీటిని విడుదల చేసి, అక్కడి నుంచి 560 మీటర్ల పొడవు, మూడుమీటర్ల వ్యాసార్థం కలిగిన ఆరు పైపుల ద్వారా 134 మీటర్ల ఎత్తు నుంచి అప్పర్ డిండికి సరఫరా చేస్తారు. ప్రస్తుత డిండి రిజర్వాయర్ సామర్థ్యాన్ని 7.2 టీఎంసీలకు పెంచుతారు. మధ్య డిండి రిజర్వాయర్ నుంచి .7 కిలోమీటర్ల పొడవు కాల్వలు తవ్వుతారు. ఈ కాలువకు మధ్యలో కాసారం, దేవరకొండ, సామలపల్లి గ్రామాల వద్ద 7 టీఎంసీల సామర్థ్యంతో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తారు. ఇవేగాక మైనంపల్లి, ఉప్పువాగు, నాంపల్లి, ఇర్విన్ వద్ద కూడా రిజర్వాయర్లు ఏర్పాటు- చేస్తారు. మిడ్ డిండి ద్వారా డిండి, దేవరకొండ, చందంపేట, గుర్రంపోడ్, ఉప్పువాగు, నాంపల్లి, మునుగోడు, చండూరు, కనగల్లు, నల్గొండ మండలాలలో సుమా రు 90,500 ఎకరాలు, అచ్చంపేట మండలంలో 1000 ఎకరాలకు సాగునీరు అందుతుంది. నల్గొండ జిల్లాలో పశ్చిమ భాగంగా ఉన్న దేవరకొండ, మునుగోడు, నల్గొండ నియోజకవర్గాల్లో 14 కరువు పీడిత మండలాలలో మహబూబ్‌నగర్ జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గాల్లోని ఐదు మండలాల్లో సాగు, తాగునీరు అందించే ఈ పథకానికి ప్రణాళిక చేశారు.

## తెలంగాణ సింహగర్జనకు సరిగ్గా 24 ఏళ్లు

మొదటి పేజీ తరువాయి

ఎంతో మంది అడుగడుగునా అవమానించినా, రకరకాలుగా అవహేళన చేసినా వెన్నుచూపని ఆ ధీరోదాత్తుడి సంకల్పం ప్రపంచ ఉద్యమాల చరిత్రలోనే ఓ చెరగని సంతకం. ఒక అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ, ఒక్కరితో మొదలైన ఆనాటి ప్రయాణం అనుకున్న గమ్యాన్ని ముద్దాడటమే ఒక చారిత్రక విజయమైతే.. ఇక ఉద్యమ నాయకుడే ఉత్తమ పాలకుడై, సాధించిన తెలంగాణను పదేళ్లలోనే దేశానికే దారిచూపి దీపస్తంభంలా తీర్చిదిద్దిన ఆ దార్శనికత.. ప్రతి తెలంగాణ బిడ్డకు ఎప్పటికీ గర్వకారణం అని కేటీ-ఆర్ పేర్కొన్నారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ అని కేటీఆర్ వివరించారు.

## మహిళలే దేశానికి ఆదర్శం

మొదటి పేజీ తరువాయి

పాటిస్తున్నారని, ఆడబిడ్డలను ప్రోత్సహించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆడబిడ్డలు వ్యాపారంలో నిలదొక్కుకుంటే.. కుటుంబాలు ఆర్థికంగా బాగుంటాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలకు ఒక యూనిక్ ఐడి కార్డు ఇస్తామని, మహిళల ఆరోగ్యం నుంచి సంపాదన వివరాలన్నీ తెలిపేలా యూనిక్ ఐడి కార్డు లభిస్తుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఆపరేషన్ సిందూర్.. సైనికులకు సెల్యూట్

మొదటి పేజీ తరువాయి

ఉద్రిక్తతల వేళ ప్రధాని మోడీ ప్రదర్శించిన సమయస్ఫూర్తిని మెచ్చుకోవాలన్నారు. దేశ అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లితే ప్రజలు కుల, మత, భాష, ప్రాంతాలకు అతీతంగా ఉండాలని కోరారు.పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని పురస్కరించుకొని, మన దేశ సైనికులకు సంఘీభావంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ రోడ్డులో తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, రాజకీయ, సినీ ప్రముఖులు పాల్గొన్నారు. భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేశారు. ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న డాక్టర్. బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి ప్రారంభమైన 'తిరంగా ర్యాలీ'.. సచివాలయం జంక్షన్ మీదుగా సైనిక ట్యాంక్ వరకు కొనసాగింది.

## భారత్ దాడులతో తీవ్రంగానే నష్టపోయాం

మొదటి పేజీ తరువాయి

ప్రసంగిస్తూ.. నూర్ ఖాన్‌తోపాటు- పలు వైమానిక స్థావరాలపై భారత్ దాడులు జరిపిందని అంగీకరించారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తమ కీలకమైన వైమానిక స్థావరాలపై భారత్ ఖచ్చితమైన దాడులు జరిపినట్లు ధృవీకరించారు. భారత ఆపరేషన్ ప్రారంభమైన కొన్ని క్షణాల తర్వాత, ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ తనను తెల్లవారుజామున 2.30 గంటలకు నిద్రలేపారని షరీఫ్ అన్నారు. జనరల్ మునీర్.. నాకు వ్యక్తిగతంగా ఫోన్ చేసి దాడుల గురించి తెలియజేశారు. ఇది తీవ్ర ఆందోళన కలిగించే క్షణం. ఆ సమయంలో మా వైమానిక దళం స్థానిక సాంకేతిక పరిజ్ఞానం, చైనీస్ యుద్ధ విమానాలను వినియోగించిందని షరీఫ్ చెప్పారు. కాగా, బిజెపి జాతీయ ఐటీ- విభాగం చీఫ్ అమిత్ మాల్వియా.. పాక్ ప్రధాని మాట్లాడిన వీడియో ఎక్స్ లో పోస్ట్ చేస్తూ.. ఇది ఆపరేషన్ సిందూర్.. ధైర్యం, సామర్థ్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. సిందూర్‌తో ఉగ్రవాదుల్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్‌కు భారత్ గట్టిగా బుద్ధి చెప్పిన విషయం తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడికి 'ఆపరేషన్ సిందూర్' తో పాక్ పై భారత సైన్యం ప్రతీకారం తీర్చుకుంది. ఆ దేశంలోని ఉగ్ర స్థావరాలు, వైమానిక స్థావరాలను ధ్వంసం చేసింది. భారత్ దాడితో తోకముడిచిన దాయాది.. చివరికి కాళ్లబేరానికి వచ్చింది. అయితే, ఇన్నాళ్లూ తమకు జరిగిన నష్టాన్ని కప్పిపుచ్చుకుంటూ వస్తోన్న పాక్.. తాజాగా దాన్ని అంగీకరించింది. తమ కీలక ఎయిర్‌బేస్‌లపై భారత్ వైమానికి దాడులు జరిపిందని ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మీడియా సాక్షిగా ఒప్పుకున్నారు. మే 10 తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా తమ కీలకమైన వైమానిక స్థావరాలపై భారతదేశం జరిపిన ఖచ్చితమైన దాడులను ధ్రువీకరించారు.

## త్వరలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ

మొదటి పేజీ తరువాయి

పరిశీలించింది. దాంతో వాటి కన్నా తెలంగాణ రాష్ట్రంలోనే మెరుగైన పరిస్థితులు ఉన్నాయన్న అభిప్రాయానికి వచ్చారు. దాంతో పటిష్టమైన నిబంధనలతో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. నిబంధనల ప్రకారం ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల తయారీ ఏజెన్సీల ఖరారుకు ప్రభుత్వం - టెండర్లను పిలిచింది. పౌరసరఫరాల శాఖ ఇచ్చిన టెండర్ లో స్మార్ట్ కార్డు క్వాలిటీ నిబంధనలు నిర్దేశిరచారు. అంతే కాకుండా ప్రభుత్వ పర్యవేక్షణకు వీలుగా -టె-ండర్‌లో పాల్గొనే సంస్థలకు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన కార్యాలయం లేదా బ్రాంచ్ ఉండాలన్న నిబంధనను ప్రభుత్వం విధించింది. గతంలో అనుభవాలను దృష్టిలో పెట్టు-కుని ఏదైన న్యాయపరమైన వివాదాలకు తలెత్తినప్పుడు సదరు ఏజెన్సీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం స్పష్టంగా ఆ నిబంధనను పెట్టింది. రాష్ట్రంలో ప్రస్తుతం రేషన్ కార్డులు 90.42 లక్షలు ఉన్నాయి. వీటి ద్వారా 285.98 లక్షల మంది లబ్దిపొందుతున్నారు. ఇంకా అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉండడంతో పేదలు కొత్త రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజా పాలన కార్యక్రమంలో, మీ సేవ కేంద్రాల వద్ద కొత్త రేషన్ కార్డుల కోసం ఎక్కువ సంఖ్యలో ధరఖాస్తులు అందుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15లక్షల మేరకు కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన పేదలు ధరఖాస్తులు చేసుకున్నారు. వారంతా ప్రజాపాలన గ్రామసభలలో, మీ సేవ కేంద్రాల్లో ధరఖాస్తు చేసుకున్నారు. ప్రజాపాలన గ్రామసభల్లో 19,34,464 ధరఖాస్తులు అందాయి.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

ఆదివారం 18-5-2025





# వదిలివేయబడిన వాహనాలను గుర్తించి 6 నెలల్లోగా తీసుకుపోవాలి

**జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర,**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లాలో వివిధ ప్రాంతాలలో వదిలివేయబడ్డ లేదా పట్టుబడిన వాహనాలను చట్టపరమైన ప్రక్రియలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆద్వర్యంలో వేలం వేయడం జరుగుతుంది. ప్రస్తుతం 217 వాహనాలు (211 టూవీలర్లు, 3 త్రీ వీలర్లు, 3 ఫోర్వీలర్లు) కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో భద్రపరచబడ్డాయి.

వాహన యజమానులు తమ వాహనాన్ని గుర్తించి, సరైన ధ్రువపత్రాలతో పోలీస్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ అధికారి ఏ. నవీన్ కుమార్ ( 8712525970 / 8712686111) ను సంప్రదించి, ధ్రువపత్రాలను చూపించి వాహనాన్ని తీసుకువెళ్లగలరు.

యజమానులు వాహనాన్ని తిరిగి పొందేందుకు 6 నెలల గడువు కలదు. గడువు పూర్తి అయిన తర్వాత, వాహనాలు వదిలివేయబడిన / క్లెయిమ్ చేయని తెలియని ఆస్తి గా పరిగణించబడి వేలం వేయడం జరుగుతుంది.

వాహనాల పూర్తి వివరాలు కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో పొందుపరచబడ్డాయి:

ఈ అవకాశాన్ని వాహన యజమానులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, సూచించారు.

# 13 ఏళ్ల వనవాసం ఇందిరమ్మ రాకతో మటు మాయం

**- సాయిబాబా ఆశమొల్ల ( యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్).**



నీలగిరి వార్త:-

ఇందిరమ్మ రాజ్యంలో ...మల్కాపూర్ గ్రామం ,పేదవాడి కళ సాకరమయ్యే వేళ మదనన్న నేతృత్వంలో పేదోడి ఇంటి కళ సాకారం చేయడానికి ఎల్లారెడ్డి శాసన సభ్యులు గౌరవ శ్రీ మదన్ మోహన్ అన్న గారి ఆదేశానుసారం ఈరోజు మల్కాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం కోసం ముగ్గు వేయడం జరిగింది, గతంలో దాదాపు 13 సంవత్సరాల తర్వాత మళ్ళీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సందడి మొదలైందని లబ్ధిదారులు తమ గోడు చెప్పుకుంటూ %మీూ% మదన్ అన్న గారికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేశారు ఇందులో భాగంగా మంగలి మల్లయ్య, కాటేపల్లి సాయిలు, కొండ లింగం, కటికల అంజయ్య, గంగోల్ల రాజారాం,వేముల కిషన్, వెంకటి, సాయిలు, ప్రశాంత్ మరియు పంచాయతీ సెక్రటరీ ప్రదీప్ , ఏ ఈ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్‌గా లింగంపేటూ యువ నాయకులు సంపత్ గౌడ్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట్ గ్రామానికి చెందిన యువ నాయకుడు సంపత్ గౌడ్ తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సంపత్ గౌడ్ మాట్లాడుతూ తనకు పదవి ఇచ్చిన కల్వకుంట కవిత అక్క నమ్మకాన్ని కాపాడతానని తెలియ జేయడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ

**కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందన్న మద్ది చంద్రకాంత్ రెడ్డి**



రాజంపేట మే 17 (నీలగిరి వార్త)

రాజంపేట మండల పరిధిలోని తలమడ్ల మరియు ఆరేపల్లి గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి భూమి పూజ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన గ్రంథాల సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల పక్షాన నిలుస్తోంది. వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోంది" అని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ, పేదలకు గృహ సౌకర్యం కల్పించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోంది అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రఘురాం, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాదవ రెడ్డి, జిల్లా ఎన్నారై చైర్మన్ సుధాకర్ రెడ్డి, ముకద్దం నర్సింలు, దిలీప్, అంకం రాజుపాటిల్, శివకుమార్, కృష్ణారావు, శ్రీనివాస్ గౌడ్, శ్యామ్ గౌడ్, జలంధర్ పీర్యానాయక్, సిద్ధ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి వేళ ప్రధాని మోదీతో లోకేష్ భేటీ? లైన్ క్లియర్! ఐనట్లేనా?

**ఏపీలో కీలక రాజకీయ పరిణామాల నేపథ్యం**

**తాజాగా నేడు శనివారం లోకేష్ కు ప్రధాని అప్పాయింట్ మెంట్!**

**పార్టీ మహానాడుకు సిద్ధమవుతున్న తరుణంలోప్రమోషన్అంశంతెరపైకి?**

**డిప్యూటీ సీఎం హెూదా ఇవ్వాలని టీడీపీ నేతలు ఓపెన్ గా వ్యాఖ్యలు?**

**ఆపరేషన్ సింధూర్ పై ప్రధానికి అభినందనలు తెలపనున్న లోకేశ్!**

చెన్నూరి అన్వేషి
ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త





ఏపీలో కీలక రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమిలో మూడు పార్టీలు కలిసి ఉంటూనే సొంతంగా బలం పెంచుకోవటం పైన ఫోకస్ చేస్తున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తి కానుంది. ఈ సమయంలో పాలనా, పార్టీ పరంగా నిర్ణయాల వేగం పెంచాలని సీఎం చంద్రబాబు డిసైడ్ అయ్యారు. ఇదే సమయంలో పార్టీ మహానాడుకు సిద్ధం అవుతున్నారు. ఈ సమయంలోనే లోకేష్ కు ప్రమోషన్ అంశం తెర మీదకు వచ్చింది. లోకేష్ ఢిల్లీకి వెళ్తున్నారు. ప్రధాని మోదీతో సమావేశం కానున్నారు. దీంతో ఈ పరిణామాలు మరింత ఆసక్తిగా మారాయి.

**తాజాగా నేడు శనివారం లోకేష్‌కు ప్రధాని అప్పాయింట్ మెంట్!**

అనంతపురం జిల్లా పర్యటనలో ఉన్న లోకేష్ కు ప్రధాని అప్పాయింట్ మెంట్ ఖరారైనట్లు సమాచారం రావటంతో వెంటనే హైదరాబాద్ చేరుకుంటున్నారు. నేడు కుటుంబ సభ్యులతో కలిసి ఢిల్లీ వెళ్లనున్నారు. ఏపీ పర్యటన కు వచ్చిన సమయం లో ప్రధాని మోదీ తనను కలవాల్సిందిగా లోకేష్ కు సూచించారు. తాజాగా ఆపరేషన్ సింధూర్ తరువాత లోకేష్ అప్పాయింట్ మెంట్ కోరారు.కాగా, నేడు ఈ మేరకు లోకేష్ కు అప్పాయింట్ మెంట్ ఖరారైంది. ఈ పర్యటన సమయంలో ఆపరేషన్ సింధూర్ తరువాత ప్రజల మూడ్ ఎన్డీఏపాలన ఏపీలో ఏడాది కూటమి పాలన గురించి చర్చించే అవకాశం ఉంది. అదే విధంగా ఆపరేషన్ సింధూర్ పైన ప్రధానికి ఏపీ తరపున అభినందనలు తెలపనున్నారు.

**డిప్యూటీ సీఎం హెూదా ఇవ్వాలని టీడీపీ నేతలు ఓపెన్ గా వ్యాఖ్యలు?**

లోకేష్‌కు పార్టీలో ప్రభుత్వంలో ప్రమోషన్ గురించి కొద్దికాలంగా చర్చ జరుగుతోంది. కొద్ది నెలల క్రితం పవన్ తో సమానంగా లోకేష్ కు డిప్యూటీ సీఎం హెూదా ఇవ్వాలని టీడీపీ నేతలు ఓపెన్ గా చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చగా మారాయి. పవన్ అభిమానులు ఈ ప్రతిపాదన పైన ఘాటుగా స్పందిస్తూ పోస్టింగ్స్ పెట్టటంతో వివాదంగా మారింది.ఆ తర్వాత ఈవ్యవహారం పైన ఎవరూ మాట్లాడవద్దని టీడీపీ అధినాయకత్వం ఆదేశించటంతో వివాదం ముగిసింది. ఇక, ఈ నెల 27వ తేదీ నుంచి మూడు రోజుల పాటు కడప జిల్లా కమలాపురం నియోజకవర్గ పరిధిలో టీడీపీ మహానాడు జరగనుంది. ఇందు కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సమయంలోనే ప్రస్తుతం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఉన్న లోకేష్ కు వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇవ్వాలంటూ తీర్మానం ప్రతిపాదించి ఆమోదించే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం.

# మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమాన జైలు తప్పదు..

**ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..**

**మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే కేసులు నమోదు..**

**డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిపార్సు.**

**గడిచిన నాలుగు నెలల్లో మద్యం సేవించి పట్టుబడిన 2161 మందికి జరిమానాలు, 43 మందికి జైలు శిక్షలు.**

**జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే..**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న జిల్లా వ్యాప్తంగా గడిచిన నాలుగు నెలల్లో వివిధ పోలీస్ స్టేషన్‌లలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 2161 మంది మందుబాబులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి కోర్ట్ ద్వారా జరిమానాలు మరియు 43 మందికి జైలు శిక్షలు విధించడం జరిగింది. మద్యం సేవించి వాహనం నడిపి ప్రమాదాలకు కారణం అయితే అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తరచు డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని ఆ యొక్క లైసెన్స్ రద్దుకు సంబంధిత రవాణా శాఖ అధికారులకు సిఫారస్సు చేయడం జరుగుతుందన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా క్రమం తప్పకుండా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలను నిర్వహించడంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.అలాగే మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే వారి తల్లదండ్రులకు బాధ్యత వహంచాలనీ హెచ్చరించారు. వాహనదారులు,రోడ్డు నియమాలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని కోరారు తాగి వాహనాలు నడపవద్దని తద్వారా జరిగే ప్రమాదాలను కుటుంబ ఆర్థిక పరిస్థితులు చితికిపోయే అంశాలపై పోలీస్ శాఖ వారు కౌన్సిలింగ్ ద్వారా వివరించడం జరుగుతుంది. పట్టుబడిన వారిని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహిస్తూ కోర్టులో హాజరు చేయడం జరుగుతుంది.మద్యం సేవించి మొదటిసారి పట్టుబడిన రెండవసారి పట్టుబడిన వారు సేవించిన మద్యం మోతాదులను బట్టి తప్పనిసరిగా శిక్షలు విధించబడతాయి ట్రాఫిక్ నియంత్రణపైన మద్యం తాగి వాహనాలు నడిపేవారిపైన కఠినంగా వ్యవహరించడమే కాకుండా వారికి నిరంతరం కౌన్సిలింగ్‌లు ఇవ్వడం సూచనలు చేయడం అంతే కాక పాఠశాలలకు కళాశాలలకు వెళ్లి విద్యార్థులతో మమేకమై పాటించాల్సిన నియమాలు వివరించడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌తో భారత శక్తి ప్రపంచానికి చాటింది

**జిల్లా ఐఎంఏ ఆధ్వర్యంలో వేములవాడలో ఘనంగా తిరంగా ర్యాలీ**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి




భారత రక్షణ శక్తిని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా ముగియడంతో దేశవ్యాప్తంగా దేశభక్తి పరవశం నెలకొంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పట్టణంలో జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ' నిర్వహించారు. స్థానిక వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ పట్టణ పురవీధుల గుండా దేవాలయ వీధి మార్గాల్లో సాగి రాజన్న ఆలయ ప్రధాన ద్వారం ముందు ముగిసింది. పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు నర్సులు లయన్స్ క్లబ్ సభ్యులు న్యాయవాదులు అవోపా మరియు సామాజిక కార్యకర్తలు పెద్దఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి చేతుల్లో జాతీయ పతాకాలు లలాటాన్ని తాకుతుండగా 'వందే మాతరం జైహింద్' నినాదాలతో వాతావరణం దేశభక్తి స్ఫూర్తితో మార్మోగింది.




ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్యులు మాట్లాడుతూ "భారత సైన్యం చూపించిన సాహసం సమర్థత దేశాన్ని గర్వపడేలా చేసింది. దీనిని అభినందిస్తూ ఈ ర్యాలీని నిర్వహించాం" అన్నారు. ఆపరేషన్ సింధూర్ తో భారత జాతి ఖ్యాతి ప్రపంచాన్ని చాటిందని వారు అభిలాషించారు. దీంతో దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పిస్తున్న సైనికులకు వందనం చెప్పే కార్యక్రమంగా ఈ ర్యాలీ నిలిచింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్ ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అభినయ్ ఐఎంఎస్ సెక్రటరీ డాక్టర్ పద్మలత, సీనియర్ వైద్యులు డాక్టర్ మనోహర్ డాక్టర్ ఆనంద్ రెడ్డి, డాక్టర్ అనిల్ డాక్టర్ సంతోషారి, డాక్టర్ సంధ్య డాక్టర్ తిరుపతి డాక్టర్ ప్రదీప్ డాక్టర్ సింధు డాక్టర్ మహేందర్ డాక్టర్ వర్షా రెడ్డి డాక్టర్ రాజేందర్, డాక్టర్ కీర్తి ప్రియ డాక్టర్ సంధ్య లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కటకం శ్రీనివాస్ శ్రీనివాస్ ఆవోప ప్రెసిడెంట్ మహేష్ అడ్వకేట్ సభ్యులు కిషోర్ బార్ కౌన్సిల్ వైస్ ప్రెసిడెంట్ కటకం జనార్ధన్ నిమ్మిశెట్టి విజయ్ తదితరులు పాల్గొన్నారు..

## 20న గిరిజన గురుకులంలో స్పాట్ కౌన్సిలింగ్

నీలగిరి వార్త నారాయణఖేడ్ మే 17 :

నారాయణఖేడ్ మండలం జూకల్ శివారులో గల గిరిజన గురుకుల విద్యాలయంలో 2025, 2026 విద్యా సంవత్సరంకు గాను గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల నారాయణ ఖేడ్ నందు ఇంటర్మీడియట్ లో మొదటి సంవత్సరంకు ఈనెల 20న స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించానున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ యాదగిరి మాట్లాడుతూ ఎంపీసీ, బైపి సి గ్రూపులలో పరిమిత సీట్ల ప్రవేశం కొరకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడం అయింది ఆసక్తి గల విద్యార్థులు 20వ తేదీ నాడు ఉదయం 10 గంటలకు గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల నారాయణఖేడ్ నందు ఎస్.ఎస్. సి లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఓ ర్జినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు.

## 24 ప్యాకేజీ ధర థర్వాయి మండలంను సస్యశ్యామలం చేసిన నాయకుడు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్

### తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకంటి వెంకట్ రమణరెడ్డి .



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

తాడ్వాయి మండల అధ్యక్షుడు జూకంటి వెంకట్ రామన రెడ్డి కార్యకర్తలతో సమావేశమై రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సన్నదత లో భాగంగా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. అందులో భాగంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి అన్ని ఎన్నికల్లో గెలిచి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ కు బహుమతిగా ఇవ్వాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. అంతేకాకుండా తాడ్వాయి మండల్ ముఖ్యంగా ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్య గురించి ఎన్నో దశాబ్దాలుగా ఈ సమస్యను ఎదుర్కొంటున్నామని స్థానిక ఎమ్మెల్యే మదన్ దృష్టికి తీసుకుపోయిన వెంటనే అధికారులతో సమావేశం నిర్వహించి తాడ్వాయి మండలంకు రెండు కోట్ల 2.11 లక్షలతో సబ్ స్టేషన్ నిర్మించడం జరిగింది . అంతేకాకుండా ఎమ్మెల్యే తాడ్వాయి మండలాన్ని ససస్యమలం చేయడానికి నిరంతరం మంత్రులతో సమావేశం ఏర్పరిచి ప్యాకేజ్ 24 ద్వారా తాడ్వాయి కష్టాలు తీర్చడానికి కృషి చేశారు . అందుకే స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ కు కృతజ్ఞతలు తెలిపిన తాడ్వాయి మండల అధ్యక్షుడు జూకంటి వెంకటరమణారెడ్డి తెలియజేయడం జరిగింది.

## 13 ఏళ్ల వనవాసం ఇందిరమ్మ రాకతో మటు మాయం సాయిబాబా ఆశమొల్ల ( యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్)



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా మండలంలోని మల్కాపూర్ గ్రామంలో పేదవాడి కళ సాకరమయ్యే వేళ మదనన్న నేతృత్వంలో పేదోడి ఇంటి కళ సాకారం చేయడానికి ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ ఆదేశానుసారం ఈరోజు మల్కాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం కోసం ముగ్గు వేయడం జరిగింది, గతంలో దాదాపు 13 సంవత్సరాల తర్వాత మళ్ళీ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సందడి మొదలైందని లబ్ధిదారులు తమ గోడు చెప్పుకుంటూ ఎంఎల్ఏ మదన్ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఇందులో భాగంగా మంగలి మల్లయ్య, కాటేపల్లి సాయిలు, కొండ లింగం, కటికల అంజయ్య, గంగోళ్ల రాజారాం,వేముల కిషన్, వెంకటి, సాయిలు, ప్రశాంత్ మరియు పంచాయతీ సెక్రటరీ ప్రదీప్ , ఏ ఈ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నామకరణ మహోత్సవంలో బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నాయకులు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

వేములవాడ నియోజక వర్గంలోని భీమారం మండలం రాజలింగం పేట మాజీ సర్పంచ్ రాగోజీ చారీ నవ్య కూతురు నామకరణ మహోత్సవంలో బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు మాజీ జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి లోలపు రాజి రెడ్డి అజిత్ రావు, రవీందర్ లక్ష్మీరాజం సురేందర్ అంజయ్య రాము తదితరులు పాల్గొన్నారు.

## చలో కరీంనగర్ హిందూ ఏక్తాయాత్రకు వేలాదిగా తరలిరండి


### బిజెపి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

గురువారం రోజున హనుమాన్ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి వర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు ప్రతి గ్రామాల నుండి పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు చెందిన ప్రజలు వేలాదిగా తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది దీనిని ఉద్దేశించి బిజెపి మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ హిందువులు ఏకం అయ్యే సమయం ఆసన్నం అయినది కావున హనుమాన్ జయంతి సందర్భంగా కరీంనగర్‌లో నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్ర మే 22 గురువారం రోజున ప్రతి ఒక్క హిందువు సాయంత్రం 4 గంటల వరకు కరీంనగర్ వైశ్య భవన్ కు చేరుకొని హిందూ ఏక్తా యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని మరియు హిందూ మనుగడను చాటుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానీ పత్రిక విలేకరుల సమక్షంలో తెలుపడం జరగడం జరిగింది ఈ కార్యక్రమంలో కంచర్ల శంకరయ్య జనగాం కిష్టయ్య ముష్క వెంకటేష్ ఆడేపు శ్రీవర్ధన్ చిదురాల వెంకటేష్ మధుకర్ రావు ఠాకూర్ శ్యాంసింగ్ అల్లి కుమార్ రమణాచారి ఎర్రోళ్ల రాజు మధుకర్ రెడ్డి పోలు నరేష్ మాట్ల జయేందర్ సాయి తేజ కిరణ్ అశోక్ శ్రీకాంత్ మంతుర్తి తిరుపతి విజయ్ కుమార్ సూర్యనారాయణ కోడెం రమేష్ పవన్ కుమార్ పవన్ కుమార్ గడ్డం నరేష్ తంగళ్ళపల్లి శ్రీనివాస్ బొక్కలపాటి కుమార్ గొర్రె అరవింద్ శ్రీనివాస్ నాగరాజు రమణారెడ్డి విజయ్ కుమార్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



### మండల అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్

నీలగిరి వార్త

ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట్ మండల కేంద్రంలోని గల భయంపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ కండ్లపల్లి బాలయ్య, మాజీ ఎంపీటీసీ పచ్చింటి. సాయిలు, చింతల సాయిలు, గుట్టమీద సాయిలులి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఎంఎల్ఏ కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఎల్లారెడ్డి నియోజక వర్గంలో జరగని అభివృద్ధి మదన్ మోహన్ గెలిచిన 16 నెలల్లో చేసి చూపించారు అని అన్నారు. గ్రామంలో ప్రభుత్వ పథకాలు, సీసీ రోడ్లు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్రభుత్వ అధికారులు ప్రజల ఇంటికి వచ్చి సమస్యలు తీరుస్తున్నారు. ఈ అభివృద్ధికి ఆకర్షితులై ఎమ్మెల్యే మదన్ మోహన్ చేస్తున్న అభివృద్ధిలో భాగం అవ్వాలని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో లింగంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు బుర్ర నారా గౌడ్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లను తనిఖీ చేసిన ఏఎస్పీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



పట్టణ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏఎస్పీ చైతన్య రెడ్డి. కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ కి వార్షిక తనిఖీ లలో భాగముగా గౌరవ ఏఎస్పీ చైతన్య రెడ్డి రావడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఉన్న అన్ని రికార్డులను, కేసు ఫైల్ లను, కోర్టు ఫైల్ లను, పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, తగు సూచనలు చేయడం జరిగింది. సిబ్బంది తో మాట్లాడి, వారి యొక్క అవసరాలను తెలుసుకుని, ప్రజలతో మంచిగా ప్రవర్తించాలని తెలుపడం జరిగింది... అంతేగాక, డయల్ 100 కాల్ లకి వెంటనే రెస్పాండ్ అయ్యి, ప్రజల సమస్యలను వెంటనే తీర్చాలని చెప్పడం జరిగింది.

## నాగిరెడ్డిపేట్ మండలాన్ని పట్టించుకున్న ఏకైక నాయకుడు మదన్ మోహన్

### నాగిరెడ్డిపేట్ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్


నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని నాగిరెడ్డిపేటూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ మాట్లాడుతూ మూడు దశాబ్దాలుగా నియోజక వర్గం అభివృద్ధికి నోచుకోలేదని. ముఖ్యంగా నాగిరెడ్డిపేట్ మండల్ చాలా వెనుక పడ్డదని కానీ శాసనసభ్యులు మదన్మోహన్ ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగుపెట్టాక నాగిరెడ్డిపేట్ సమస్త రూపురేఖలు మారుస్తున్నాడని విజను ఆన్న నాయకుడు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ అని అభివృద్ధిలో భాగంగా నాగిరెడ్డిపేట్ మండలంలోనీ పోచారం ప్రాజెక్టుని టూరిస్ట్ స్పాట్ గా మార్చాడని, మెదక్ రుద్రూర్ నేషనల్ హైవే సాంక్షన్ చేయడం ద్వారా మండలానికి ఎనలేని కృషి చేశాడని, త్రి లింగేశ్వర ఆలయానికి కంకణ భక్తుడుగా వ ు ు ం ద ు క ు సాగుతున్నాడని, మండల అభివృద్ధి గురించి అడిగిన వెంటనే అధికారులతో చర్చించి తక్షణ మంజూరు చేపిస్తున్న నాయకుడు మదన్ మోహన్ అని శ్రీధర్ గౌడ్ తెలియజేయడం జరిగింది.

## నంది కమాన్ పెట్రోల్ బంకు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

### ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి...



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నంది కమాన్ దగ్గర పెట్రోల్ బంక్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో కరీంనగర్ రెండవ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి వేములవాడ నంది కామన్ పెట్రోల్ బంక్ దగ్గర ఎక్సెల్ బండి పై కూన తిరుపతి తండ్రి నారాయణ 45 కొలనూర్ గ్రామస్తుడు రోడ్డు క్రాస్ చేస్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొని మృతి చెందాడు. ఇట్టి విషయంలో కేసు నమోదు చేయనైనది అని పోలీసులు తెలిపారు.

## నియోజకవర్గమంతా పండుగ వాతావరణం నెలకొల్పిన నాయకుడు ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్

### ఫ్యాక్ట్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్.



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ఎల్లారెడ్డి ఫ్యాక్ట్ వైస్ చైర్మన్ మత్తమాల ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ గత దశాబ్దాలుగా ఇందిరమ్మ ఇల్లు ఒక్కటి కూడా చూడలేనని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ పేదల కండ్లల్లో ఆనందం చూడాలని నియోజకవర్గ%శీ% విస్తృతంగా పర్యటించి ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ముగ్గుపోసి ఇందిరమ్మ పట్టాలు అందజేసి పేదల కండ్లలో ఆనందం నింపిన నాయకుడని ,పేదల సుదీర్ఘ నిరీక్షణకు తీరదించాడని ఎవరు ఈ సమస్య గురించి వెళ్లిన తక్షణమే అధికారులతో మాట్లాడి సమస్యలను తీర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నాయకుడు మదన్ మోహన్ రావు మాతమాల ప్రశాంత్ గౌడ్ తెలియజేయడం జరిగింది.

## పిడుగుపాటుకు ఒకరి మృతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



పిడుగు పడి ఒకరు మృతి చెందగా.. మరొకరు గాయపడిన ఘటన పాల్వంచ మండలం ఫరీద్ పేటలో శనివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ఫరీద్‌పేట గ్రామానికి చెందిన మధిరే సురేష్(25) వాడి గ్రామ శివారులో గొర్రెలను మేపుతున్నాడు. సాయంత్రం ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ సమయంలో ఒక్కసారిగా పిడుగు పడడంతో సురేష్ మృతి చెందగా మహేష్ అనే వ్యక్తి గాయపడ్డాడు. మహేష్‌ను చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బీసీ హక్కుల సాధనకై మేధావులు విద్యావంతులు సామాజిక వేత్తలు ముందుకు వచ్చి బీసీ ఉద్యమాలు ఎగసిపడేలాగ కృషి చేయాలి

### జనాభా దామాషా ప్రకారంగా బీసీలకు రాజ్యాంగ స్వాతంత్ర్య ఫలాలు సంపూర్ణంగా వచ్చేలా ప్రభుత్వాలు కృషి చేయాలని విజ్ఞప్తి..

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా

బీసీలకు అన్ని రంగాలలో సంపూర్ణ న్యాయం జరుగుటకు,ప్రభుత్వాలపై ఒత్తిడి చేయుటకు గాను, బీసీల్లో అవగాహన, ఐక్యతను,చైతన్యాన్ని కల్పించుటకై,బీసీల హక్కుల సాధనకై, బీసీ ఉద్యమాలు ఎగసి పడేలాగా బీసీ విద్యావంతులు,మేధావులు, సామాజిక వేత్తలు ప్రొఫెసర్లు కళాకారులు విస్తృతంగా కృషి చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారితసంఘంఅధ్యక్షులు పొలాస నరేందర్ విజ్ఞప్తి చేశారు. బీసీ సంఘాలు గత కొన్ని దశాబ్దాల నుండి కోరుతూ పలు ఉద్యమాలను చేపట్టగా రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించి మొత్తం బీసీలను ముస్లిం బీసీలను కలిపి 56.33 శాతమని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందని అంతే కాకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్య ఉపాధి ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గవర్నర్ ఆమోదంతో రెండు బిల్లులను కేంద్ర ప్రభుత్వ ఆమోదం కొరకు రాష్ట్ర ప్రభుత్వం పంపించిన బిల్లుల ఆమోదంతో పాటుగా కేంద్ర ప్రభుత్వం కులగణనను సకాలంలో పూర్తి చేయుటకుగాను శాస్త్రీయంగా పారదర్శకంగా చట్టబద్ధంగా కులగణన జరిగేలాగ రాష్ట్ర వ్యాప్తంగా దేశవ్యాప్తంగా బీసీ సంఘాల నేతలు మేధావులు సామాజిక వేత్తలు ప్రొఫెసర్లు కళాకారులు విస్తృతంగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైన ఉన్నదని పొలాస నరేందర్ అన్నారు.

అంతేకాకుండా బీసీలకు చెందిన ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం బకాయిల చెల్లింపులో జాప్యం జరుగుతుండడంతో లక్షల మంది బీసీ పేద విద్యార్థుల భవితవ్యం ప్రమాదంలో పడుచుండేనని, బకాయిలు వేల కోట్లల్లో ఉండడం వల్ల విద్యార్థులు వారి తల్లిదండ్రులు కళాశాలల యాజమాన్య తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించాల్సిన అవసరం ఎంతైన ఉన్నదనీ,అలాగే మహాత్మా జ్యోతిభా పూలే విదేశీ విద్యా నిధి పథకం ద్వార ప్రతి ఏటా 300 మంది విద్యార్థులను మెరిట్ ఆధారం రాష్ట్ర ప్రభుత్వం అందించడం జరుగుచుండేనని,రాష్ట్ర బీసీ జనాభాను దృష్టిలో ఉంచుకొని మహాత్మా జ్యోతిభా పూలే విదేశీ విద్యా నిధి పథకం కోటాను 300 నుండి 1000 మంది బీసీ విద్యార్థులకు లబ్ధి జరిగేలా కోటాను పెంచాల్సిన అవసరం ఉన్నందున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోనుటకు గాను ప్రభుత్వంపై బీసీ సంఘాలు ఒత్తిడి చేయాలని నరేందర్ అన్నారు.

దేశ వ్యాప్తంగా కులగణన సర్వే శాస్త్రీయంగా చేపట్టి జనాభా ప్రాతిపదికన చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర ప్రభుత్వంలో బీసీ సంక్షేమము కొరకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు కోరుతూ వాటి అమలుకై బీసీ సంఘాలు ఉద్యమించాల్సిన అవసరం ఉందని అట్టి



సమయం ఆసన్నమైందని బీసీ సంఘాలకు నరేందర్ విజిప్తి చేశారు. ఈ విధంగా ఇంకా ఎన్నో బీసీలకు జనాభా దామాషా ప్రకారం చెందాల్సిన రాజ్యాంగ స్వాతంత్ర్య ఫలాలు సిద్ధించడం లేదని,ఇన్నాళ్లుగా నివురుగప్పిన నిప్పులా ఉన్న బీసీ వర్గాలు బీసీ హక్కుల సాధన కోసం రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున ఒత్తిడి చేయాలని, సంపూర్ణంగా ఫలితాలు దక్కేంత వరకు విశ్రమించకూడదని నరేందర్ బీసీ వర్గాలను కోరారు.

## అలరించిన "శ్రీ దీప్తి నృత్యాలయం" కూచిపూడి, జానపద నృత్యాలు



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

అన్నమయ్యపురంలో అన్నమాచార్య భావనా వాహిని సంస్థ వ్యవస్థాపకురాలు, పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. శోభారాజు ఆధ్వర్యంలో ఈ శనివారం సాయంత్రం , "శ్రీ దీప్తి నృత్యాలయం" గురువు శ్రీమతి మల్లాది భావన దీప్తి" మరియు వారి బృందం "లక్ష్మి శ్రేష్ఠ, సౌమ్య రెడ్డి, మాన్విత, శ్రీ శ్రేష్ఠ, ప్రియ రెడ్డి, తన్వి వల్లూరిపల్లి, శ్రీమతి దివ్య, మాన్య, పూర్విక, శ్రీకరి, దృశిక, ఇషాన్వి, శాన్వి, మనస్వి, శ్రీలేఖ, హేతశ్వి, చార్వి, శ్రీత పంచమి, టి. ఆద్య, గాయత్రి మనస్వి" సంయుక్తంగా "మూషిక వాహిని, వినాయక కౌత్వం, శ్రీ విఘ్నరాజం భజే, అదివో అల్లదివో, రామాయణ శబ్దం, భాగ్యద లక్ష్మి, బ్రహ్మమొక్కటే, ఒకపరి కొకపరి, కులుకక నడవరో, చందన చర్చిత, రామ రామ" అనే సంకీర్తనలకు భక్తి శ్రద్ధలతో కూచిపూడి మరియు జానపద నృత్య ప్రదర్శనల ద్వారా అలరించారు.అనంతరం కళాకారులకు, అన్నమాచార్య భావనా వాహిని పక్షాన సంస్థ వ్యవస్థాపకులు డా. శోభారాజు ॒పికను అందించారు. చివరిగా శ్రీ స్వర సిద్ధి వేంకటేశ్వర స్వామి వారికి మంగళ హారతి ఇచ్చి వారి తీర్థ ప్రసాదాలతో అన్నమ స్వరార్చన దిగ్విజయంగా ముగిసింది.

## కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిది

టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, శేరిలింగంపల్లి శాసన సభ్యులు, పీఏసీ ఛైర్మెన్ అరెఖపూడి గాంధీ పిలుపు మేరకు శేరిలింగంపల్లి మదీనగూడ లోగల కినరా గ్రాండ్ బ్యాంక్వెట్ హాల్ లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో స్పోర్ట్స్ అథారిటీ కౌన్సిల్ ఛైర్మెన్ శివసేన రెడ్డి , రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చల్లా నరసింహ రెడ్డి అధ్యక్షత శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ గారు, అల్విన్ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ గారితో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ గారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ గారు మాట్లాడుతూ..పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన ప్రతి కార్యకర్తకు పార్టీ ఉంటుందన్నారు. కార్యకర్తలంతా సైనికుల్లా క్షేత్రస్థాయిలో కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, సీనియర్ నాయకులు మిర్యాల రాఘవరావు, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రవీందర్ రావు, సీనియర్ నాయకులు యాదా గౌడ్, కే రాంచందర్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, గఫుర్, బాపునగర్ హనుమాన్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, రవీందర్, మల్లేష్, సుధాకర్ రెడ్డి, మహేష్ చారీ, షఫీ, ముక్రమ్, ఇర్ఫాన్, శశాంక్, తదితర డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన రాజగోపురం శిఖర ప్రతిష్ట పూజలు









మల్కాజిగిరి నీలగిరి వార్త ప్రతినిధి :

నేరేడ్మెట్ ప్రధాన రోడ్డులో ఉన్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం ఏర్పడి 100 ఏళ్ళు అవుతున్న సందర్భంగా ఈనెల 19న సోమవారం రోజు శ్రీ తాండవ కాశి క్షేత్రం పీఠాధీశ్వరులు. శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామిజీ చేతుల మీదుగా రాజగోపురం శిఖర ప్రతిష్ట , మహా కుంభాభిషేకం సంతాన నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఉదయం యాగశాలలో గోమాత ప్రవేశంతో రాజగోపురం ప్రతిష్ట పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమైనాయి . గణపతి పూజ పుణ్యాహవాచనం దీక్షధారణం యాగశాల ప్రవేశం దేవత ఆహ్వానం అగ్ని ప్రతిష్ట గణపతి హోమం వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్చారణలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. కార్యక్రమంలో రాజగోపురం ప్రతిష్ట దాతలు రవీంద్ర దత్త రంజిత జి అనిల్ కుమార్ రోజా వేముల తో పాటు సతీ సమేత నవగ్రహ ప్రతిష్టా దాతలు గంట ప్రవీణ్ వాసవి దంపతులు దివంగత ఆలయ చైర్మన్ బి ఎం వెంకట్రావు కుటుంబ సభ్యులు ఆలయ అధ్యక్షులు బి ఎం రాజారాం కుటుంబ సభ్యులు ఆలయ కమిటీ నిర్వాహకులు జిఎం రమేష్ ఏ రాజు సామల సత్యనారాయణ గంగాధరి కృష్ణ ఈ గణేష్ విజయ్ కుమార్ సువర్ణ లక్ష్మి జంగిలి శివకుమార్, జంగిలి మహేశ్వరి, ఆకుల మీనా, సామల ఉమాదేవి, జగదీష్, వేదవత్, నవీన్, గంగాధరి స్నేహ, భావన, ప్రణతి, జక్కుల ప్రశాంతి, జక్కుల మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## నందనవనంలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయిస్తాం: మధుయాష్కీ గౌడ్



### హస్తినాపురం డివిజన్‌లో పర్యటించి సమస్యలు తెలుసుకున్న మధుయాష్కీ, జెడ్సీ, కార్పొరేటర్



ఎల్బీనగర్ నీలగిరి వార్త (మే 17):

నందనవనంలో పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయించి స్థానికులకు రక్షణ పరంగా ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామని, ఇందుకు రాచకొండ పోలీస్ కమిషనర్ తో మాట్లాడుతానని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. హస్తినాపురం డివిజన్లోని పలు కాలనీలలో శనివారం ఉదయం మధుయాష్కీ గౌడ్ పర్యటించారు. జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్, కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ గార్లతో కలిసి అగ్రికల్చర్ కాలనీ, నందనవనం, భూపేష్ గుప్తా నగర్ కాలనీలలో సమస్యలు తెలుసుకున్నారు. నందనవనం బస్తీలో శ్మశాన వాటికలో అభివృద్ధి పనులు నిలిచి పోయి తీరును వివరించగా.. సమస్య పరిష్కరించి తొందరగా పనులు పూర్తి అయ్యేలా చూడాలని జెడ్సీ గారికి సూచించారు. భూపేష్ గుప్తా నగర్ ప్రభుత్వ స్థలాన్ని కబ్జాల నుంచి కాపాడాలని స్థానికులు కోరారు. ఈ సందర్భంగా వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు వచ్చి సమస్యలను వివరిస్తూ పరిష్కరించాలని వినతి పత్రాలను అందజేశారు. మధుయాష్కీ మాట్లాడుతూ.. స్థానికంగా యువత డ్రగ్స్ బారిన పడకుండా నివారించేందుకు కౌన్సిలింగ్ నిర్వహించి చర్యలు చేపడతామన్నారు. పోలీస్ ఔట్ పోస్టు ద్వారా మహిళలకు పూర్తి రక్షణ ఉంటుందన్నారు. ఖాళీ పార్క్ స్థలాలలో ఆట వస్తువులు, ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేసి పిల్లలకు, పెద్దలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తామన్నారు. వ్యాధులు ప్రబలకుండా వర్షాకాలంలోపు డ్రైనేజీ , వరద నీటి, శానిటేషన్ తదితర అన్ని రకాల చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించినట్టు పేర్కొన్నారు. అక్కడక్కడ కొంత శానిటేషన్ సమస్యలు కనిపించాయని, సిబ్బంది కొరతను తీర్చి ప్రజలకు ఇబ్బందులు తొలగించేలా చూస్తామన్నారు. భూపేష్ గుప్తా నగర్ లోని ప్రభుత్వ స్థలానికి ప్రహరీ నిర్మించి కబ్జాల నుంచి రక్షిస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో, వారికి మౌలిక సదుపాయాలు కల్పించడంలో ముందుంటుందని వివరించారు. జెఎన్ఎన్ యూఆర్ఎం ఇళ్ల వివాదాన్ని పరిష్కరించేందుకు ఇప్పటికే కలెక్టర్ గారితో మాట్లాడినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, దేరంగుల కృష్ణ, దుర్గయ్య గౌడ్, మెరుగు రమేష్ రెడ్డి, విజయ భాస్కర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, గోపగౌనిలతాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీపీ మండల్ సిఫారసుల సాధననే ప్రతి ఒక్కరి లక్ష్యం అవ్వాలి



### తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

బీపీ మండల సిఫారసులపై పోరాడేందుకు మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ మద్దతు భేరి రామచంద్ర యాదవ్ కోరారు.పార్టీలకతీతంగా కులమతాలకు అతీతంగా మండల్ డే.. జరుపుకుందాం అని బిందెశ్వర్ ప్రసాద్ మండల్ సిఫారసులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని చేసే పోరాటంలో మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్ మద్దతు కోరిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్. ముఖ్యంగా బీసీల ఆరాధ్య దైవమైన బిందెశ్వర్ ప్రసాద్ మండల్ ఆగస్టు 7న మండల్ ..డేగా ప్రకటించుకుని ఉద్యమం చేద్దామని 8 వారాలపాటు బీపీ మండల్ జ్ఞాపకార్థం వారోత్సవాలు జరుపుకుంటూ ఉద్యమం చేసి మండల్ గారు సిఫార్సు చేసిన 40 అంశాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని రాతపూర్వకంగా విజ్ఞప్తిని చేద్దామని బేరి రామచంద్ర యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ ఐక్యవేదిక సలహాదారు ఆర్కే సాయన్న ముదిరాజ్ బీసీ ఐక్య వేదిక సలహాదారు సలహా ప్రకారం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు వ్రాతపూర్వకంగా విజ్ఞప్తి చేద్దామని కార్యవర్గం నిర్ణయించడం జరిగింది. పార్టీలకతీతంగా కులమతాలకతీతంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమం స్ఫూర్తిగా తీసుకొని సామాజిక ఉద్యమమైన బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేసి అధికారమే అంతిమ లక్ష్యంగా మండల్ గారి 40 అంశాల అమలు కొరకు బీసీల అందరిని కలుపుకొని ఎస్సీ ఎస్టీ మైనారిటీస్ బహుజనుల మద్దతుతో రాజ్యాధికారం సాధిద్దామని బేరి రామచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. అందులో భాగంగా మాజీ మంత్రివర్యులు ప్రముఖ నాయకులు శ్రీనివాస్ గౌడ్ గారి మద్దతు కోరడం జరిగింది. శ్రీనివాస్ గౌడ్ కూడా బీసీ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ మండల్ గౌరవార్థం ఎనిమిది వారాల వారోత్సవాలు జరుపుటకు మద్దతు తెలిపారు.

ఈ సందర్భమును పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ తన సందేశంలో బీసీల అందరూ ఏకం కావాలని ఐకమత్యంతో రాజ్యాధికారం సాధించుకుందామని తెలిపారు. బీసీలకు సామాజిక న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని అధికారం మాస్టర్ కి అని అన్ని సమస్యలకు పరిష్కారం మార్గం అని తెలియజేస్తూ ఈ ఉద్యమంలో బీసీ లందరూ ఐకమత్యంతో పాల్గొనాలని కోరడం జరిగింది. మన ఓట్లు మనం వేసుకొని బహుజనులందరూ ఎంపీ ఎమ్మెల్యేలు గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. పేదలందరికీ విద్యా ఉద్యోగం ఉపాధి మరియు విద్యా వైద్యం తో పాటు సామాజిక న్యాయం జరిగే వరకూ పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు గ్రామస్థాయి నుండీమండల జిల్లా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం రాజధానుల వరకు బీసీ ఉద్యమం తీసుకుపోదామని ప్రముఖుల అందరి సహకారం తీసుకొని ఉద్యమం చేద్దాం.అని ముఖ్యంగా యువత మహిళలను కలుపుకుంటూ ఉస్మానియా యూనివర్సిటీ స్టూడెంట్స్ తో కేంద్రీయ విశ్వవిద్యాలయ స్టూడెంట్స్ తో పాటు ఉద్యమం చేస్తామని అందరూ భాగస్వాములు కావాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వారికి పిలుపునిచ్చారు. శ్రీనివాస్ గౌడ్ గారు మాజీ మంత్రివర్యులను కలిసిన వారిలో బేరి రామచంద్ర యాదవ్, తెలంగాణ ఉద్యమ నాయకుడు రాజారాం యాదవ్, మేదర సంఘం వెంకటేష్, పద్మశాలి కృష్ణ, రజక సంఘం రమేష్, నాయి బ్రాహ్మణ సంఘం కుమార్ తో పాటు బృందంతో పాటు బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అన్ని కులాలకు చెందిన నాయకులు సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

## గాలి గోపురానికి మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రం



నీలగిరి వార్త మల్కాజ్గిరి

శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం ఏర్పడి 100 ఏళ్ళు అవుతున్న సందర్భంగా ఈనెల 19 వ తేదీ సోమవారం రోజు పీఠాధిపతి, వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయ రాజగోపురం శిఖర ప్రతిష్ట ,మహా కుంభాభిషేకం, సంతాన నవగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతూ మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు గారికి ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ నిర్వాహకులు శనివారం అందజేశారు.

## మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు రాజేందర్ గాలిగోపురం ప్రతిష్ట ఆహ్వాన పత్రిక



నీలగిరి వార్త మల్కాజ్గిరి

శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం ఏర్పడి 100 ఏళ్ళు అవుతున్న సందర్భంగా ఈనెల 19 వ తేదీ సోమవారం రోజు పీఠాధిపతి, వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయ రాజగోపురం శిఖర ప్రతిష్ట ,మహా కుంభాభిషేకం, సంతాన నవగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరుతూ మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ నిర్వాహకులు శనివారం అందజేశారు.

## రేణుక ఏల్లమ్మ దేవాలయం ఆలయంకు రూ. 36 వేల విరాళం



శేరిలింగంపల్లి, నీలగిరి వార్త ప్రతినిది

చందా నగర్ డివిజన్ పరిధిలో ని జవహర్ నగర్ కాలనీ లో గల రేణుక ఏల్లమ్మ దేవాలయం అభివృద్ధి పనులకు హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ 36,000 వేల రూపాయల నగదును అందచేశారు. ఈ మేరకు శనావారం హోప్ ఫౌండేషన్ కార్యాలయం లో బిగ్ బాస్ రియాల్టీ షొ ఫేం జెస్సీ జశ్వంత్ చేతులు మీదుగా ఆలయ కమిటీ సభ్యూలకు నగదు ఆందచేయడం జరిగింది. ఈ సందర్భంగా జశ్వంత్ మాట్లాడుతూ హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను కొనీయాడ రు. ఈ కార్యక్రమంలో మహేశ్ కుర్ర, ఫౌండేషన్ సభ్యులు రవికుమార్, ఆపర్ణ, ఆలయ కమిటి సభ్యులు అనంత రాం, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన అజరామరం



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

అనంత సాహితీ సాంస్కృతిక వేదిక రెండవ వార్షికోత్సవం తెలంగాణ రాజధాని హైదరాబాద్ రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లాలోని ఆయా గ్రామాల వాసులు,నవాబుపేట్ మండలం లోని అక్నాపూర్ గ్రామానికి చెందిన పండితులు కళాకారులు, మండలంలోని ఈ సందర్భంగా శ్రీ దొరవీటి చెన్నయ్య రచించిన అజరామరం చారిత్రక పద్య నాటకం అహుతులను ఎంతగానో అలరించింది.అచ్చ తెలుగు కావ్యకర్త పొన్ని కంటి తెలగన జీవిత చరిత్ర నేపథ్యంగా రూపొందించిన నాటకం అద్యంతం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు విచ్చేసిన తెలంగాణ వాగ్గేయకారులు గోరటి వెంకన్న మాట్లాడుతూ పొన్ని కంటి తెలగన వరించిన ప్రేయసి యామిని పాత్ర తెలగన మిత్రుడు నరసన పాత్ర అలనాటి చింతామణి కన్యాశుల్కం గిరీశం మధురవాణి పాత్రలను మరిపించేలా ఉన్నాయని కొనియాడారు.ఈ నాటక రచయిత దోరవేటి బహుముఖ ప్రజ్ఞాశాలి యని ఆయన సర్వకళల సమాహారమని అంతరించిపోతున్న పద్య నాటకానికి పునరుజ్జీవం పోశాడని కొనియాడారు.తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి నామోజు బాలచారి మాట్లాడుతూ తెలంగాణలో నాటక కర్తలకు నటులకు కొదవలేదని కానీ దీన్ని ఆదరించి చేయూతనందిస్తే అద్భుతమైన కళాకారులు బయటకు వస్తారని తెలంగాణ సాహిత్య అకాడమీ పక్షాన మేము వీటిని ప్రోత్సహిస్తున్నామని వీటిని బ్రతికించుకోవడం ప్రతి తెలుగు వాడి కర్తవ్యం అని తెలిపారు.ఈ సందర్భంగా దోరవేటి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మరియు రాచప్ప తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సాహిత్య రంగం కళా రంగాలలో దుబ్బాకుల కృష్ణ స్వామి శ్రీ ఏపూరి కిష్టప్ప కు జీవనసాఫల్య పురస్కారాలు ప్రదానం చేయడం జరిగింది కథల పోటీ కవితల పోటీ నిర్వహించి విజేతలకు శ్రీ తుల్జారాం సింగ్ ఠాకూర్ సహకారంతో వారి అమ్మానాన్నల ఠాకూర్ శంకర్ సింగ్ శ్రీమతి లక్ష్మీబాయి వారి గురువు రాములు స్మారకార్థం బహుమతులు అందించినారు.అనంత రెండవ వార్షిక సంచికను ఏదుల్ల బాలరాజు రచించిన పూలబాట శతకమును దొర వేటి రచించిన వెన్నెల పాట పద్యాల తోట కావ్యమును సంజీవ రచించిన సంజీవి శతకమును గుడ్ల పరమేశ్వర్ రచించిన భారత్ భారతి పుస్తకాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉస్మానియా తెలుగు శాఖపూర్వ అధ్యక్షులు ఏం బాగయ్య తెలంగాణ రాష్ట్ర కాళోజి తొలి పురస్కార అవార్డు గ్రహీత శ్రీ అమ్మంగి వేణుగోపాల్ అనంత అధ్యక్షులు బీ.పీ. నర్సింలు గుప్తా అనంత అధ్యక్షులు బొబ్లాద్ రాఘవేంద్ర చార్యులు తుల్జారాం సింగ్, డాక్టర్ ఈటల సమ్మన్న, పట్లాల అశోక్, లయోలా విద్యాసంస్థల అధినేత శ్రీ రవీందర్ గౌడ్,అనంత



వ్యవస్థాపకులు శ్రీ దోరవేటి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ కంట్రోల్ టీం ఆధ్వర్యంలో కాజీపేట రైల్వే స్టేషన్ తనిఖీలు




వరంగల్ క్రైమ్ రిపోర్టర్ నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మత్తుపదార్థాల నియంత్రణలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా సీపీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ కంట్రోల్ టీం పోలీస్ జాగిలంతో కాజీపేట రైల్వే స్టేషన్ లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో అనుమానిత వ్యక్తుల బ్యాగ్ లతో పాటు రైల్వే స్టేషన్ పరిసరాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఆర్. ఐ శివకేశవులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## జల్ హీ అమృత్ కార్యక్రమ లక్ష్యాలను అమలు చేయండి

**నగర మేయర్ గుండు సుధారాణి.**
**జల్ హీ అమృత్, నీటి సరఫరా తీరు పై**
**కమిషనర్ తో కలిసి సమీక్షా సమావేశం**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జల్ హీ అమృత్ కార్యక్రమ లక్ష్యాలను అమలు చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.శనివారం మేయర్ ఛాంబర్‌లో ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జల్ హీ అమృత్, నీటి సరఫరా తీరు పై కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 లో భాగంగా చేపడుతున్న జల్ హీ అమృత్ కార్యక్రమ లక్ష్యాలను అమలు చేయాల్సిన అవసరం ఉందని స్టార్ రేటింగ్ ర్యాంకింగ్ ప్రకారం అమృత్ నగరాలకు కేటాయించిన ర్యాంకింగ్ లో జీడబ్ల్యూ ఎంసీ కి ప్రభుత్వం రూ. 3 కోట్ల కేటాయించి, అందులో రూ.2.10 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో నగరంలోని 5 ,15 ఏం ఎల్ డి ఎస్టిపి లలో ఆన్లైన్ కంటినీయస్ మానిటరింగ్ సిస్టమ్ (ఓ సి ఈ ఏం ఎస్) ఏర్పాటు కు, ఎస్ టి పి భవనాల మీద సోలార్ ఎనర్జీని తయారు చేయడం కోసం ప్యానెల్స్ ను ఏర్పాటు చేసి ప్రతి రోజు 70 కిలో వాట్స్ ఉత్పతి చేసే యూనిట్ కు, 15 ఏం ఎల్ డి ప్లాంటు యందు మురికి నీటిని శుద్ధీకరించి పరిశ్రమలకు పంపడానికి వీలుగా (రీ యూజ్) ఏర్పాటు చేయుటకు మొత్తం గా రూ.3 కోట్లకు ప్రతిపాదనలు పంపించాలని మేయర్ అధికారులకు సూచించారు.నీటి సరఫరా తీరు ను సమీక్షించిన మేయర్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి చివరి పాయింట్ వరకు నీటి సరఫరా జరిగేలా చూడాలని ఎప్పటికప్పుడు లీకేజీ లను అరికట్టాలని నీరు అందని చివరి ఏరియాలకు నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలకు వాటర్ ట్యాంకర్ ల ద్వారా నీటి సరఫరా జరగాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమం లో ఈ ఈ లు రవికుమార్ మాధవి లత సంతోష్ బాబు స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ రైల్వే స్టేషన్ ను సందర్శించిన దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

22వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా రైల్వే స్టేషన్ ప్రారంభించనున్న నేపథ్యంలో నేడు ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో మాట్లాడిన దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్.

## పరాయి దేశస్థుల ముందు మన వారి విలువలను పోగొట్టుకూడదు

**బిజెపి మండల మాజీ ప్రధాన కార్యదర్శి నరేష్ పీకే**



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి కేంద్రంలో బిజెపి మండల మాజీ ప్రధాన కార్యదర్శి నరేష్ పీకే మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం అందల పోటీ కోసం వచ్చిన యువతుల కోసం మన అమ్మాయిలతో కాలు కరిగించడం .అనేది హేయ మైన చర్య అని.విచారణ జరిపి బాధ్యుల పైన కఠిన శిక్షలు వేయించాలని నరేష్ తెలియ జేయడం జరిగింది.

## నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరగాలి

**ఎంపీడీవో అతినారపు ప్రకాష్**



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలంలోని మీసంపల్లి గ్రామంలో ఎల్లారెడ్డి ఎంపీడీవో అత్తినారపు ప్రకాష్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిబంధనల ప్రకారం పూర్తి చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారులు 60 గజాలలోపు నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు కూడా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయిలు పాల్గొనడం జరిగింది.

## కౌన్సిల్ హాల్ స్విమ్మింగ్ పూల్ పనులను వేగ వంతంగా పూర్తి చేయండి



**నగర మేయర్ గుండు సుధారాణి.**
**కమిషనర్‌తో కలిసి క్షేత్ర స్థాయిలో పనుల పురోగతిని పరిశీలించిన మేయర్.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కౌన్సిల్ హాల్ పునరుద్ధరణ పనులతో పాటు స్విమ్మింగ్ పూల్ పనులను వేగ వంతం గా పూర్తి చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో కొనసాగుతున్న పునరుద్ధరణ పనులతో పాటు ఇండోర్ స్టేడియం సమీపం లో నిర్మిత మౌతున్న స్విమ్మింగ్ పూల్ పనులను కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి మేయర్ శనివారం క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ హాల్ నిర్మిత పనులను పరిశీలించి కొనసాగుతున్న పనులు పురోగతిని ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని హాల్‌లో ఏర్పాటు చేయనున్న టైల్స్ నమూనాల డిజైన్ లను పరిశీలించి సమర్థ వంతంగా చేపట్టుటకు అధికారులకు మేయర్, మరియు కమిషనర్లు తగు సూచనలు చేశారు.

స్విమ్మింగ్ పూల్ వద్ద కొనసాగుతున్న పనులను పరిశీలించి ఆక్వా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడిన మేయర్ వేగవంతం గా పనులను పూర్తి చేసి వెంటనే స్విమ్మింగ్ పూల్ ను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా పనులను వేగవంతం గా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ జోనా, ఈ ఈ లు రవికుమార్ మాధవి లత డి ఈ కార్తీక్ రెడ్డి ఏ ఈ లు రాగి శ్రీకాంత్ నరేష్ పాల్గొన్నారు.

## టిజి వెంకటేష్‌ను సన్మానించిన ప్రముఖ ఆధ్యాత్మికవేత్త వంగపల్లి అంజయ్య స్వామి



నీలగిరి వార్త-

యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆశ్రమ నిర్వాహకులు,వాసవి ఉపాసకులు, ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి టీజీ వెంకటేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి యాదాద్రి లడ్డు ప్రసాదం అందజేశారు ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ రాజ్యసభ సభ్యుడు మాజీ మంత్రి టీజీ వెంకటేష్ జన్మదినం సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి యాదాద్రి లడ్డు ప్రసాదం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు టీజీ వెంకటేష్ వ్యాపార రాజకీయ రంగంలో రాణిస్తూ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ మంచి గుర్తింపు తెచ్చుకున్న టీజీ వెంకటేష్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిషత్తు లో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ముక్కోటి దేవతలను వేడుకోవడం జరిగిందని అన్నారు.

## బీసీ కాలనీ ప్రాంతాన్ని పరిశీలించిన ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ బీసీ కాలనీలో పర్యటించి వర్షానికి నీరు అవుతున్న ప్రాంతాన్ని పరిశీలించి , సమస్యను మున్సిపల్ ఏఈకి వివరించింది, తాత్కాలికంగా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులకు తెలపడం జరిగింది. రానున్న వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని శాశ్వత పరిష్కారం చేయాలని బీసీ కాలనీవాసులు కమిషనర్ ను కోరడం జరిగింది.

## ఆపరేషన్ సింధూర్ నీ విజయవంతం చేసిన సైన్యానికి ధన్యవాదాలు



**వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు రవికుమార్**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ని ధైర్య సాహసాలతో విజయవంతం చేసిన భారత సైన్యానికి ధన్యవాదాలు తెలిపే సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ తిరంగా యాత్ర పై కార్యక్రమ కన్వీనర్ రత్నం సతీష్ షా అధ్యక్షతన సన్నాహక సమావేశం సత్యం కన్వెన్షన్ హాల్ హంటర్ రోడ్ లో నిర్వహించడం జరిగింది.అలాగే ఈ సమావేశంలో ఈ నెల 22న భారత ప్రధాని నరేంద్ర మోదీ వరంగల్ రైల్వే స్టేషన్‌ని వర్చువల్‌గా ప్రారంభించనున్న కార్యక్రమం ఏర్పాట్లపై సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో వరంగల్ జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, అరూరి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బైరి మురళికృష్ణ, గోగికర్ అనిల్ కుమార్, జిల్లా వివిధ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, కాసు శిల్పా, బైరీ నాగరాజు, కందిమల్ల మహేష్ జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## శివాయిపల్లిలో వరి కొనుగోలు కేంద్రం ముగింపు



రాజంపేట మే 17 (నీలగిరి వార్త)

రాజంపేట మండల పరిధిలోని శివాయిపల్లి గ్రామ సంగం పరిధిలో నిర్వహించిన వరి కొనుగోలు కేంద్రం ద్వారా 81 మంది రైతుల నుండి మొత్తం 2950 క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించారు. సేకరించిన ధాన్యాన్ని రాజంపేటలోని సీతారామ రైస్ మిల్‌కు తరలించారు. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ.2300 చొప్పున ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. ఎలాంటి అడ్డంకులు లేకుండా, నష్టం లేకుండా రైతుల సహకారంతో ఈ కొనుగోలు కేంద్రం సజావుగా నిర్వహించబడింది. కేంద్ర నిర్వహణలో అధ్యక్షురాలు లక్ష్మి, ఏపీఎం సాయిలు, సీసీ శ్రీనివాస్, వీవోఏ లత, ట్యాబ్ ఆపరేటర్ విఠల్ తదితరులు పాల్గొన్నారు. శనివారంతో ఈ వరి కొనుగోలు కేంద్రాన్ని అధికారికంగా మూసివేశారు.

## పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి హన్మకొండ ఫార్మసీ ఆఫీసర్స్ సన్మానం



హనుమకొండ నీలగిరి వార్త.

తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ వరంగల్, హనుమకొండ జిల్లాల కమిటీల ఆధ్వర్యంలో హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డికి శనివారం స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్ బాబు ల ఆధ్వర్యంలో క్యాంప్ ఆఫీసులో కలిసి ఘనంగా సన్మానం చేయడం జరిగింది .

ఫార్మసీ ఆఫీసర్ జీవో రావడానికి హన్మకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కాళోజి కళాక్షేత్రం బాలసముద్రంలో ఇటీవల ప్రారంభానికి విచ్చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ ని తీసుకుని ముఖ్యమంత్రి ని కలిపించి ఫార్మసీ ఆఫీసర్ జీవో గురించి వివరించి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది.ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ఫార్మసీస్టులకు ఫార్మసీ ఆఫీసర్‌గా జీ.ఓ ఇవ్వడానికి వెంటనే ప్రభుత్వ అధికారులకు, ప్రిన్సిపల్ సెక్రటరీ పాజిటివ్‌గా రికమెండ్ చేస్తూ ఫైల్ పంపించి నారు.సెక్రటేరియట్ లో జీ ఏ డి, ఫైనాన్స్, లా, హెల్త్ అన్ని డిపార్ట్మెంట్ లలో ఓకే చేసి ఫైల్ ను హెల్త్ మినిస్టర్‌కి పంపించిన వెంటనే మంత్రి ఆమో దించి పాజిటివ్‌గా సంతకం చేసినారు. ముఖ్యమంత్రి ఎండార్స్ ప్రకారం ప్రభుత్వం వెంటనే జీవో ఫైల్ స్పీడ్ అప్ చేస్తూ ప్రిన్సిపల్ సెక్రెటరీ జీ.వో ఇవ్వడం జరిగింది.ఫార్మసీ ఆఫీసర్స్ జీ.వో రావడం వల్ల రాష్ట్రంలోని ఫార్మసీ ఆఫీసర్స్ అందరూ ఆనందోత్సవాలతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆసుపత్రులలో ఫార్మసీ ఆఫీసర్స్ పండుగ సంబురాలు చేసుకుంటున్నారు. గత 50 సంవత్సరాలు గా ఎదురు చూస్తూ ఇన్ని రోజుల కు ఫార్మసీ ఆఫీసర్ జీ.ఓ రావడం వల్ల ఫార్మసీ ఆఫీసర్స్ అందరు ముఖ్యమంత్రి కి, హెల్త్ మినిస్టర్ కి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా అధ్యక్షులు నార్ల వేణు, హన్మకొండ జిల్లా అధ్యక్షులు వి. సుధాకర్ రెడ్డి,స్టేట్ సెక్రటరీ డి. ప్రకాష్ రావు, వరంగల్ జిల్లా కార్యదర్శి యం. అవినాష్, హన్మకొండ కార్యదర్శి సతీష్, విజయ, అంజి, రాకేష్, అన్వేష్, బైరి స్వప్న, ఐ ఎన్ టీ యూ సీ ప్రెసిడెంట్ యం జీ యం బ్రాంచ్ ప్రెసిడెంట్ శాంతి కుమారి, జనరల్ సెక్రటరీ ప్రీతి సజనీ, కోశాధికారి సరళ రాణి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ సల్మా, కార్తీక్,సునీల్,సుజాత, బి. సుమన్, బి. కృష్ణ మూర్తి,తదితరులు పాల్గొన్నారు.